జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

సంపుటి 4 సంచిక 128 | హైదరాబాద్, ఫిబ్రవరి 25 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523


# గ్రేటర్ అధికారుల తీరు మారలేదు..!

హైద్రాబాద్, ఫిబ్రవరి 24, ప్రజాపాలన ప్రతినిధి :జిహెచ్ఎంసి అధికారులు పనితీరులో మార్పు రావడం లేదు. కొత్త ప్రాజెక్టులు ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ విభాగాల నిర్లక్ష్యం కారణంగా వెనకబడి పోతున్నాయి. ప్రతిష్టాత్మక పథకాల అమల్లో పెద్దగా చెప్పుకోదగిన అభివృద్ధి ఏమీ లేదు. ముఖ్యంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందు నుంచే గాక, కార్పొరేషన్ ఆవిర్భవించిన నాటి నుంచే జిహెచ్ఎంసి నగరంలో ఏ ప్రాజెక్టును చేపట్టినా, స్థల సేకరణ అనేది ప్రధాన సమస్యగా మారింది. ఎలాగోలాగ స్థలసేకరణ పూర్తి చేసిన తర్వాత పనుల కేటాయింపులు, పనుల్లో నాణ్యత వంటివి అడ్డంకులు వరుసగా ఎదురుకావటంతో గడిచిన రెండు దశాబ్దాల్లో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదని చెప్పవచ్చు. ఇందుకు మూసీ ప్రక్షాళన, చార్మినార్ పాదచారుల క్షేత్రం వంటి ప్రాజెక్టులు ముఖ్యమైన ఉదాహరణలు. ఇక కనీసం టెండర్లకు కూడా నోచుకోని పనులెన్నో ఉన్నాయి. ఇందులో అప్పట్లో మల్టీలెవెల్ పార్కింగ్ కాంప్లెక్సులుండగా, ఇపుడు ఆ ప్రాజెక్టు సరసన డబుల్ బెడ్ రూం స్కీం కూడా చేరింది. పాలకులు, సంబంధిత మంత్రులు ఆయా పథకాలకు సంబంధించిన పనులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులపై సమీక్షలు నిర్వహించకపోవటం, నిత్యం పర్యవేక్షించకపోవటం అధికారుల పాలిట వరంగా మారిందన్న చర్చ ఉంది. రాష్ట్రం ఏర్పడి సుమారు మూడేళ్లు గడుస్తున్నా, జిహెచ్ఎంసిలోని ఒక్క విభాగం పనితీరులో ఏ మాత్రం మార్పు రాలేదు. ఎన్నో ఆశలతో, ప్రభుత్వం ఎంతో ముందుచూపుతో ప్రజలకు లబ్ది చేకూర్చేందుకు, ట్రాఫిక్, ప్రజారవాణా వ్యవస్థ, వౌలిక వసతుల పరంగా మెరుగైె సేవలందించేందుకు చేపట్టిన ఎస్ఆర్‌డిపి, ఆధునిక మార్కెట్లు, పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు డబుల్ బెడ్ రూం స్కీం వంటి పథకాలను ప్రారంభించినా ఆరంభంలోనే హంసపాదుగా మారుతోంది. సొంతిల్లు లేని పేదల కలను నిజం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూం స్కీం ప్రస్తుతం ట్రబుల్స్‌ను ఎదుర్కొంటుంది. 2019 సంవత్సరం చివరికల్లా నగరంలో లక్ష ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నా, ఈ స్కీం అమలు కేవలం ఐడిహెచ్ కాలనీకే పరిమితమైందంటూ ఇప్పటికే




విపక్షాలు విమర్శిస్తున్నాయి. అంతేగాక, ఈ స్కీంను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం యూనిట్ ధరను పెంచటంతో పాటు ఈ ఇళ్ల నిర్మాణ పనుల టెండర్లను కూడా మరింత సరళీకృతం చేసి, ఈ భవనాల నిర్మాణంలో పలు మినహాయింపు లనిచ్చినా, స్కీం ముందుకు సాగటం లేదు. ఇప్పటి వరకు 128 ప్రాంతాల్లో ఇళ్లను నిర్మించేందుకు పలు సార్లు టెండర్లను ఆహ్వానించినా నిర్మాణదారులు ముందుకు రాకపోయినా, ప్రభుత్వం తాజాగా మరో 16 బస్తీల్లో ఈ ఇళ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నగరంలో నిత్యం రద్దీగా ఉండే పలు మెయిన్‌రోడ్లు, జంక్షన్లలో ఎలాంటి ఆటంకాల్లేకుండా సిగ్నల్స్ లేకుండా ప్రయాణించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిపాదించిన స్ట్రాటెజికల్ రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్ కింద చేపట్టిన పనులు ప్రభుత్వం, అధికారులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగటం లేదు. వీటిలో ముఖ్యంగా కెబిఆర్ పార్కు చుట్టు ఆరు జంక్షన్లు, ఎల్బీనగర్‌లో నాలుగు జంక్షన్లు, ఉప్పల్ నుంచి రసూల్‌పురా మధ్యలో రెండు జంక్షన్లు, మైండ్ స్పేస్ టు జెఎన్‌టియు మధ్య నాలుగు జంక్షన్లతో మొత్తం 16 జంక్షన్ల అభివృద్ధికి అయిదు ప్యాకేజీలుగా టెండర్లను చేపట్టారు. ఇందులో కెబిఆర్ పార్కు చుట్టు చేపట్టాల్సిన పనులకు సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు ఉంది. ప్రస్తుతం మైండ్ స్పేస్ నుంచి జెఎన్‌టియు వరకు అండర్ పాస్ పనులు కాస్త వేగంగానే జరుగుతున్నాయి. వీటితో పాటు బహద్దూర్‌పురా మల్టీలెవెల్ ఫ్లై ఓవర్ పనులను, ఎల్బీనగర్‌లో నాలుగు జంక్షన్ల అభివృద్ధి పనులు నేటికీ ప్రారంభం కాకున్నా, కనీసం స్థల సేకరణ మొదలుకాకపోయినా ఈ పనులను వచ్చే సంవత్సరం జూన్ నాటికి పూర్తి చేస్తామని అధికారులు చెప్పుకొచ్చారు. బయోడైవర్శిటీ పార్కు జంక్షన్‌లో నిర్మించే మల్టీలెవెల్ ఫ్లై ఓవరకు 15 ఆస్తుల నుంచి, ఓవైసీ ఆసుపత్రి జంక్షన్ వద్ద 11 ఆస్తులు, బహద్దూర్‌పురా ఫ్లై ఓవర్ కోసం 58 ఆస్తులు, ఎల్బీనగర్ బైరామల్‌గూడ జంక్షన్ అభివృద్ధి కోసం 31 ఆస్తుల నుంచి స్థలాలను సేకరించాల్సి ఉన్నా, వీటిలో బయోడైవర్శిటీ పార్కు జంక్షన్ స్థల సేకరణ కోసం గ్రామ సభను నిర్వహించినా, అది ఫలించలేదు. ఎల్బీనగర్‌లో స్థల సేకరణకు డజన్ల సంఖ్యలో ఉన్న ప్రముఖుల విగ్రహాలను తొలగించాల్సి ఉంది. ఇందుకు ప్రజాభిప్రాయాన్ని సేకరించి, ఏకాభిప్రాయం కుదిరిన తర్వాతే వాటిని తొలగించాల్సి ఉంది. కానీ ఇందుకు సమయం ఎంత పడుతుందోనన్నది ఎవరికి అంతు చిక్కని విషయం. నాలుగో ప్యాకేజీ అయిన ఉప్పల్ నుంచి రసూల్‌పురా వరకు రెండు జంక్షన్ల అభివృద్ధి పనుల కోసం టెండర్లను ఆహ్వానిస్తే అసలు ఎవరూ ముందుకు రాలేదు. ఈ కారిడార్ లో సేకరించాల్సిన స్థలం మొత్తం కేంద్ర ప్రభుత్వానిది కావటంతో నిర్మాణ సంస్థలు ముందుకు రాలేదు.

## రేపటి తెలంగాణ మాక్ అసెంబ్లీ కి సర్వం సిద్ధం

- తెలంగాణలో బహుజనుల జనాభా అధికం.. వారిఅభివృద్ధి శూన్యం
- తెలంగాణలోని బహుజనుల సమస్యలే ప్రధాన ఎజెండా
- రాజ్యాధికార సాధనే మా లక్ష్యం:డా. శివభాగ్యరావు

హైదరాబాద్( ప్రజాపాలన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ లో జరిగిన బహుజన మాక్ అసెంబ్లీ విజయవంతం కావడంతో బహుజనుల జనాభా అధికంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఆత్మగౌరవ పరిరక్షణే మన లక్ష్యం అన్న నినాదంతో తమ తదుపరి మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెపుతున్న అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్ వారు,పూలే,అంబేద్కర్ రాజ్యాధికార సమితి,స్నేహ సంస్థలు రేపు హైదరాబాద్ రవీంద్రభారతిలో మాక్ అసెంబ్లీ కార్యక్రామాన్ని నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.బహుజన జనాభా అధికంగా ఉన్నాకూడా ఇంకా ఇప్పటికీ బహుజనుల సమస్యలు తీర్చాలంటూ ప్రభుత్వానికి మెమోరాండం లు సమర్పించే దుస్థితి మారాలి.బహుజనులకే రాజ్యాధికారం దక్కాలి అనే తలంపుతో ఈ మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని తలపెట్టిన నిర్వాహకులకు సర్వత్రా విశేషం గా మద్దతు దొరకడం అభినందనీయం.

**అసలేంటి ఈ మాక్ అసెంబ్లీ అంటే....**

అసెంబ్లీ అంటే శాసనాలను తయారు చేసి, వాటి అమలుకై కృషి చేసే ప్రజాప్రతినిధుల సభ ,ఒక రకం గా చెప్పాలంటే రాష్ట్ర భవిష్యత్తుని నిర్మించడానికి ప్రజలు ప్రజాప్రతినిధులకు అవకాశంగా ఇచ్చిన వేదిక, నిస్వార్థంగా,నిజాయితీగా ఉన్న ప్రజాప్రతినిధులు దీన్నొక దేవాలయంగా భావిస్తారు.మరి అలాంటి చోట మన తెలంగాణ రాష్ట్రంలో అధికంగా ఉన్న మన బహుజన ప్రజాప్రతినిధులు మన బహుజన సమస్యలు పరిష్కరించడంలో ఎంత వరకు సఫలీకృతం అవుతున్నారు అన్నదానికి దృశ్యరూపమే ఈ మాక్ అసెంబ్లీ. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్ వారు,పూలే,అంబేద్కర్ రాజ్యాధికార సమితి,స్నేహ సంస్థలు సంయుక్తంగా ఈ మాక్ అసెంబ్లీని నిర్వహిస్తున్నారు ప్రతీ రాష్ట్రానికి ఒక శాసన సభ , శాసన మండలి ఉంటాయి. రాష్ట్రాన్ని పరిపాలించడానికి చేయాల్సిన శాసనాలను ,రాష్ట్రంలో ఉన్న ప్రజాసమస్యలపై చర్చించడానికి మన రాజ్యాంగం ప్రజాప్రతినిధులకు ఇచ్చిన వేదిక నే ఈ శాసనసభ(అసెంబ్లీ)అంటారు.ఈ అసెంబ్లీ ని నిర్వహించడానికి ఒక స్పీకర్, అధికారపక్ష నేత అంటే ముఖ్యమంత్రి,మంత్రులు, అధికారపక్ష సభ్యులు, ప్రతిపక్ష నాయకుడు, సభ్యులు, మిగతా పార్టీల సభ్యులు ఎలా ఉంటారో ఆలాంటి వారిని బహుజన నాయకులతో బహుజనులకు వారి సమస్యలపై పోరాడడంలో ఎంత వరకు సఫలీకృతం అవుతున్నారో ప్రజలందరికీ ఒక దృశ్యరూపంగా మలచి మిగతా 2లో..

## తెలంగాణ పరిస్థితులను సమీక్షించిన గవర్నర్ డా.తమిళిసై



హైదరాబాద్,ఫిబ్రవరి 24, ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై గవర్నర్ డా. తమిళిసై సౌందరరాజన్ ఈరోజు సమీక్షించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించిన డా. తమిళిసై బుధవారం పుదుచ్చేరి రాజ్ నివాస్ నుండి హైదరాబాద్ లోని రాజ్ భవన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాజ్ భవన్ ప్రవేశపెట్టిన ఈ-ఆఫీస్ విధానం ద్వారా తెలంగాణకు సంబంధించిన అంశాలకు సంబంధించిన ఫైళ్ళను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నామన్నారు. తన వద్ద కానీ, సెక్రటరీ టు గవర్నర్ వద్ద కానీ ఎలాంటి ఫైళ్ళు పెండింగ్ లో లేవన్నారు.ఈ-ఆఫీస్ ద్వారా వచ్చే అన్ని రకాల అర్జీలను పరిశీలించి, తక్షణమే సంబంధిత శాఖలకు పంపుతున్నామని గవర్నర్ తెలిపారు.

మిగతా 2లో..



## బీజేపీకి ఎందుకు ఓటేయాలి:కేటీఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి 24, ప్రజాపాలన ప్రతినిధి : బీజేపీపై మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణకు బీజేపీ ఏం చేసిందని, బీజేపీకి ఎందుకు ఓటేయాలో ఒక్క కారణం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. బుధవారం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ బీజేపీకి ఈ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని చెప్పారు. మతం పేరిట రాజకీయాలు కాదని, జన హితం ముఖ్యమని ఆయన వ్యాఖ్యానించారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచిన బీజేపీతో పోటీలో దిగి తేల్చుకుంటానని టీఆర్ఎస్ మిగతా 2లో..

## కాసులు కురిపిస్తున్న ఇసుక..!

వివరాలు 3లో...

## మాస్టర్ అవతారమెత్తిన ఆర్థిక మంత్రి హరీశ్‌రావు



మెదక్,ఫిబ్రవరి 24, ప్రజాపాలన ప్రతినిధి : ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు కొద్దిసేపు మాస్టర్‌గా మారి విద్యార్థులతో గడిపారు. మెదక్‌జిల్లా పాపన్న పేట మండలం, కొత్తపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించారు. కరోనా అనంతరం తెరుచుకున్న పాఠశాల ఎలా నడుస్తుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా తెలుగు, లెక్కల సబ్జెక్టులలో విద్యార్థుల ప్రావీణ్యాన్ని కూడా కొద్దిసేపు మంత్రి హరీశ్‌రావు పరీక్షించారు. డాక్టర్ కావాలంటే ఏం చదవాలి...అంటూ విద్యార్థులను అడిగారు. డాక్టర్ అయితే అమెరికా వెళ్తావా? లేక ఇక్కడే ఉండి ప్రజలకు సేవ చేస్తావా? మిగతా 2లో..

## కేసీఆర్, విజయశాంతి ఎక్కడ పుట్టారు..?:షర్మిల



హైదరాబాద్,ఫిబ్రవరి 24, ప్రజాపాలన ప్రతినిధి : తన స్థానికతపై వస్తున్న విమర్శలపై వైఎస్ షర్మిల స్పష్టత ఇచ్చారు. మీడియాతో ఆమె బుధవారం చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఇక్కడే పుట్టాను.. ఇక్కడే పెరిగాను.. ఇక్కడే పిల్లలను కన్నాను. సీఎం కేసీఆర్, బీజేపీ నేత విజయశాంతి ఎక్కడ పుట్టారు?" అని ప్రశ్నించారు. తాను ఎవరూ వదిలిన బాణం కాదని స్పష్టం చేశారు. తెలంగాణలో పార్టీ పెట్టడం సీఎం జగన్‌కు ఇష్టం లేదని వెల్లడించారు. జగన్‌తో తనకు పార్టీ పరమైన విభేదాలు మాత్రమేనని చెప్పారు. తనకు ఎందుకు వైసీపీలో ప్రాధాన్యత ఇవ్వలేదో జగన్‌ను అడగాలని, తాను ముమ్మాటికీ తెలంగాణ బిడ్డనేనని మరోసారి షర్మిల స్పష్టం చేశారు. ఉద్యమం అంటూ ఒకరు.. మతం అంటూ మరొకరు మాట్లాడుతున్నారని తప్పుబట్టారు. తెలంగాణ అభివృద్ధిపై ఎవరికీ చిత్తశుద్ధిలేదని ఆక్షేపించారు. అతిత్వరలోనే పార్టీ ప్రకటన ఉంటుందని వెల్లడించారు. రాష్ట్రాభివృద్ధి కోసం జగన్‌ను ఎదురించడానికైనా సిద్ధమని స్పష్టత ఇచ్చారు. పోలవరం నుంచి పోతిరెడ్డిపాడు దాకా తెలంగాణ ప్రయోజనాలే తనకు ముఖ్యమన్నారు. తెలంగాణలో రాజన్న పథకాలనే కాపీ కొట్టారని షర్మిల ఆరోపించారు. మిగతా 2లో..




## రేపటి తెలంగాణ మాక్ అసెంబ్లీ కి సర్వం సిద్ధం

ఏయే ప్రజాప్రతినిది చర్చల్లో ఎలా స్పందిస్తున్నారో కంటికి కట్టినట్లు చూపించడమే ఈ మాక్ అసెంబ్లీ. మన అసెంబ్లీ లో జరిగిన విధంగా వాడీ వేడి చర్చలు, వాకౌట్లు,ప్రశ్నోత్తరాల సమయాలు లాంటివి చూపుతూనే బహుజన నాయకులు ప్రజాప్రతినిధులు గా బహుజనుల కొరకు ఏం చేస్తే బహుజనాభివృద్ధి సాధ్యమో వాటిని ఈ మాక్ అసెంబ్లీలో బిల్లులుగా ప్రతిపాదిస్తారు. సభాకార్యక్రమాలు,సభాసాంప్రదాయాలు అందులో మన బహుజన నాయకులకు దక్కుతున్న అవకాశాలు ఎంత అనేది ప్రత్యక్షంగా కనిపిస్తుంది.

**ఎంత మంది పాల్గొంటారు?**

తెలంగాణ కి సంబంధించి అసెంబ్లీ లో ప్రజాప్రతినిధులు 119 మంది ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లు,ప్రత్యేకంగా కొంతమంది ఎస్ సి ఎమ్మెల్యేలు, ఎస్ టి ఎమ్మెల్యేలు,ముస్లింలు,క్రిస్టియన్ లు,బుద్ధిస్ట్ లు పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్,పూలే,అంబేద్కర్ రాజ్యాధికార సమితి ,స్నేహా సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. నిస్వార్థంగా,బహుజనోద్ధరణకు,బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా తలపెట్టిన ఇటువంటి గొప్ప కార్యక్రమాలకు బహుజనులు పెద్ద ఎత్తున పాల్గొని ఇలాంటి బహుజనుల మేలు కోరే వారికి సహకరిద్దాం,వీలయినంతగా తోడ్పాటును అందిద్దాం.

## మాస్టర్ అవతారమెత్తిన ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

అని ఓ విద్యార్థి మనోగతాన్ని మంత్రి అడిగి తెలుసుకున్నారు. పోలీసు అవుతాను అన్న విద్యార్థితో పోలీస్‌అయితే ఏం చేస్తావని ప్రశ్నించారు. తర్వాత కొంత సమయం పాటు విద్యార్థులను మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు గురించి మాట్లాడమని విద్యార్థులను కోరారు. తెలుగు నుడికారాలు, జాతీయాలు, సామెతలు, సొంత వాక్యాలలపైకూడా విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. కరోనా వల్ల చదువు కోల్పోయారా? అని విద్యార్థుల నుంచి అభిప్రాయాలను మంత్రిఅడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను బాగా నాబట్టాలని ఈసందర్భంగా మంత్రి హరీశ్‌రావు ఉపాధ్యాయులను ఆదేశించారు.

## కేసీఆర్, విజయశాంతి ఎక్కడ పుట్టారు..?:షర్మిల

(మొదటి పేజీ తరువాయి)

"తెలంగాణలో వైసీపీ ఎక్కడుంది..?. గొర్రెలు, బర్రెలు ఇవ్వడంకన్నా ఉద్యోగాలపై దృష్టిపెట్టలేదు. రాజకీయ పార్టీపై భర్త అనిల్ పూర్తి సహకారం ఉంది. సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. కోవిడ్ విషయంలో ఆస్పత్రులు లక్షలు వసూలు చేశాయి. ఆస్పత్రుల దోపిడీపై కనీసం సీఎం దృష్టిపెట్టలేకపోయారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీని పూర్తిగా నిర్వీర్యం చేశారు. త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేస్తా. అమరవీరుల కుటుంబాలను కలుస్తా. లోటస్‌పాండ్‌లోని నా నివాసం నుంచే పార్టీ ప్రస్థానం మొదలవుతుంది. హైదరాబాద్‌తో నాకు విడదీయరాని అనుబంధం ఉంది. నా స్థానికతను ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదు. దివంగత మాజీ సీఎం జయలలిత ఎక్కడ పుట్టి, ఎక్కడ సీఎం అయ్యారో అందరికీ తెలుసు. నాకు విజయమ్మ పూర్తి మద్దతు ఉంది" అని షర్మిల తెలిపారు.



## అవగాహన లేని వ్యక్తుల దుష్ప్రచారాలు

బాలాపూర్ : (ప్రజాపాలన ప్రతినిది) :సీ.ఎం.ఆర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులతో పాటు అసోసియేషన్ నెంబర్స్, కాలనీకి సంబంధించిన ప్లాట్లను, పార్కులను ఎవరు కబ్జా చేస్తా లేరని దుష్ప్రచారాలు చెయ్యొద్దని కాలనీ వాసులు అందరూ అభియోగం చేసిన వారి పై ముక్తకంఠంతో ఖండిస్తున్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గూడా సి.ఎం. ఆర్ కాలనీ లో నూతనంగా తయారవుతున్న శ్రీ సాయిబాబా మందిరంలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ...... ఈ మధ్యకాలంలో కాలనీ లో నివసిస్తున్న వారు కాలనీ కి ఎలాంటి సంబంధించిన ఇతరులను కలుపుకొని ప్రశాంతంగా ఉన్నటువంటి సీఎంఆర్ కాలనీ యందు అపోహలు సృష్టించి కాలనీకి ప్రశాంతకు భంగం కలిగించడానికి ప్రయత్నిస్తున్నట్లుగా మా దృష్టికి వచ్చింది అని పేర్కొన్నారు. కాలనీలలో కామన్ ప్లాట్లు ను విక్రయించి దుర్వినియోగం చేస్తున్నట్లు సోషల్ మీడియాలో దుష్టశక్తులు ప్రచారఇస్తున్నారు. మీరు చేసిన అభియోగాలను అన్నిటిని నిర్ధ్వంగా ఖండిస్తున్నాముని అన్నారు. శ్రీ సాయి బాబా గుడికి దాత అయినటువంటి చప్పిడి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.... దాతల సాయంతో నిర్మిస్తున్న టువంటి దేవాలయం స్థలం పక్కన ఉన్న ప్రైవేట్ స్థలం( 61 సర్వే నెంబర్) అవుతున్నట్లు తెలిసింది. ఇప్పుడు ఉన్న 72 సర్వేనెంబర్ 170 గజాల స్థలంలో శ్రీ సాయిబాబా గుడి, ఈ గుడికి వెనుక ఉన్న స్థలం ( 61 సర్వే నెంబర్) సంబంధించిన స్థలం సామాగ్రినిలు పొందుపరచడానికి ఉపయోగపడుతుందని భావించి, కాలనీ అసోసియేషన్ సంబంధించిన కామన్ ప్లాట్ ను 133 సర్వేనెంబర్ 200 గజాలు ఉన్న స్థలాన్ని అమ్మి , ఆ సొమ్ముతో గుడి వెనుక భాగంలో ఉన్న ఖాళీ స్థలం కొనాలని అసోసియేషన్ నెంబర్స్ అందరూ అనుకున్నారు. కానీ కరోనా కారణంగా అనుకున్న ప్రతిపాదన ముందుకు సాగలేదు ఏవిధమైన క్రయ విక్రయాలు జరగలేదునీ చెప్పారు. కాలనీవాసులు అందరికీ ఏమైనా అభ్యంతరాలుఉంటే సీఎంఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ తో చర్చించి అంతిమ నిర్ణయం తీసుకుందామని ఆయన తెలియజేశారు. ఏలాంటి అక్రమాలకు తావులేదని... బిజెపి కార్యకర్తలు చేసిన అభియోగాలు అసత్యాలని నిర్ధారణ తెలుసుకొని ప్రచారం చేయండినీ ఖండించారు. నాగేందర్ గౌడ్ మాట్లాడుతూ.... నిర్ధారణ, పూర్తి అవగాహన లేని కొందరు వ్యక్తులు వాస్తవాలు తెలియకుండా దుష్ప్రా చారలు చెయ్యడం మంచిది కాదని ఖబర్దార్ చెప్పారు. టిఆర్ఎస్ పార్టీలో మొదటినుంచి పనిచేస్తు నమ్మకంతో ఇక్కడ ఉన్నామునీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ కళ్లెం జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్. మధు, కే రాములు, ఏం బాబురావు, జనరల్ సెక్రెటరీ నరసింహారెడ్డి, జాయింట్ సెక్రెటర్సి ఎం. నవీన్, పి. చంద్రశేఖర్, .బి. వెంకట్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, చప్పిడి సంతోష్ రెడ్డి, నాగేందర్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను దోచుకుంటున్న వారిని బొంద పెట్టాలి



### తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పుట్టిందే తెలుగుదేశం పార్టీ
### ఆదిలాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాజేశ్వర్

మంచిర్యాల, ఫిబ్రవరి24, ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణ సంపద, వనరులను కేసీఆర్ కుటుంబం దోపిడీ చేస్తుందని , ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ను దోచుకుంటున్న వారిని బొంద పెట్టాలని ఆదిలాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాజేశ్వర్అన్నారు. మహబూబ్‌నగర్ – హైదరాబాద్–రంగారెడ్డి ఎమ్మెల్సీ స్థానానికి టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు ఎల్.రమణ మంగళవారం నామినేషన్ వేసిన నేపథ్యంలో ఆయనకు మద్దతు గా హైదరాబాద్ వెల్లి ప్రచారం లో పాల్గొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో స్థానిక విలేకరులతో ప్రస్తుత ఎన్నికల పరిస్థితి , తెలుగు దేశం పార్టి వ్యూహం పై మాట్లాడారు. తెలుగు ప్రజలు అత్యంత వెనుకబాటుతనం లో ఉన్న సందర్భంలో వారి లో చైతన్యం తీసుకురావడం కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందనిగుర్తు చేశారు. ఆంధ్ర దోపిడీ దొంగల ను తరిమి వేయాలని తెలంగాణ ప్రజలను నమ్మించి నేడు తెలంగాణ లోని ప్రతీ కాంట్రాక్టు ఆంధ్రోళ్ళ చేతిలో పెట్టాడని విమర్శించారు. నాడు నేడు తెలంగాణ ప్రజలు బానిసలుగా ఆంద్రా కాంట్రాక్టర్ల దగ్గర చిన్న చిన్న ఉధ్యోగాలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రజల ఆకాంక్ష తొక్కి వేయబడిందని అన్నారు. తెలంగాణ లో ప్రజలు సాదరణ స్వేచ్ఛను కోల్పోయారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడి పోయిందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో యావత్ తెలంగాణ ప్రజలు పోరాడి సాధించుకున్న తెలంగాణ కెసిఆర్ పాలనలో దోపిడికి గురవు తుంద ని అన్నారు. ప్రశ్నించే నాయకుడు లేకపోవడం తో టిఆర్ఎస్ పార్టీ నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దీంతో ప్రజాస్వామ్య వ్యవస్థ అస్తవ్యస్తమై కేసీఆర్ కుటుంబం పాలన కింద నలిగి పోతుంది అని అన్నారు. నేడు తెలంగాణ ప్రజలు తలెత్తుకొని జీవించాలని, తెలంగాణను దోచుకుంటున్న పాలకులను ప్రశ్నించాల్సి ఉంది అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా జరగాలని అన్నారు. టిడిపి ని గెలిపిస్తే అన్ని వర్గాల వారి సమస్యలను శాసన మండలిలో ప్రభుత్వానికి వినిపించే ప్రజల గొంతుక అవుతుందని పేర్కొన్నారు. టీడీపీ హయాంలోనే రంగారెడ్డితో పాటు హైదరాబాద్ అభివృద్ధి చెందిందని తెలిపారు. యువతకు ఉద్యోగాలను కల్పించే విషయంలో కేంద్ర సర్కారుతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు.

## సివిల్ సప్లై, కార్మికుల సమ్మెను విరమింప చేయాలి

**సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అల్లూరి లోకేష్, శ్రీనివాస్**
**6వ రోజుకు చేరుకున్న హమాలీల సమ్మె**



ఆసిఫాబాద్, ఫిబ్రవరి 24ప్రజాపాలన ప్రతినిధి : సివిల్ సప్లై, జి సి సి, గోదాలలో పనిచేస్తున్న హమాలి కార్మికుల సమ్మెను విరమింప చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు అల్లూరి లోకేష్, ముంజం శ్రీనివాసులు, డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సివిల్ సప్లై హమాలీ కార్మికులు ఆసిఫాబాద్ పట్టణంలోని ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ ఎదుట చేస్తున్నా సమ్మె ఆరవ రోజుకు చేరుకున్నాయి. బుధవారం సమ్మె శిబిరాన్ని సందర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న హమాలీ కార్మికుల పై ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం హమాలీ కూలీ రేట్లు 23 రూ ఇవ్వడానికి సివిల్ సప్లై యాజమాన్యంతో ఒప్పందం జరిగిందని, అయినప్పటికీ ఏడు నెలల పాటు పెరిగిన కూలీ రేట్లను ఏరియర్స్ రూపంలో ఇవ్వాలన్నారు. అదేవిధంగా బోనాలు ఆరు 6 వేలు ఇవ్వాలని, మహిళా స్వీపర్ల కు రూ 5 వేలు, మరి మరియు యూనిఫార్మ్ కొట్టుకోవడానికి రూ 1000, షిఫ్ట్ కు వెయ్యి రూ, ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబాల ఓదెలు, సిఐటియు జిల్లా నాయకులు బొట్టుపల్లి సుధాకర్, కేశవ్, తుకారాం, సంతోష్, మహేష్, నానాజీ, సుధాకర్, లు పాల్గొన్నారు.

## ఆన్లైన్ ద్వారా సభ్యత్వాలు



ఖమ్మం ఫిబ్రవరి 24 (ప్రజాపాలన ప్రతినిది) :తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ (టీఆరెస్ ) సభ్యత్వ నమోదు కార్యక్రమాలను ఇక పై ఆన్లైన్ ద్వారా చేసుకొనే అవకాశాన్ని పార్టీ నేతలు అందుబాటులోకి తెచ్చారు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఇంటింటికి తిరిగి ఆ పార్టీ క్యాడర్ సభ్యత్వాల నమోదును కొనసాగిస్తున్నారు. అన్నివర్గల ప్రజలకు మరింత అందుబాటులో వెండి విధంగా ఆన్లైన్ విధానాన్ని అమలు చేస్తున్నారు అందులో భాగంగానే బుధవారం ఖమ్మం లోని పార్టీ కార్యాలయం లో సభ్యత్వ నమోదు ఆన్లైన్ ప్రక్రియను ఆ పార్టీ రాష్ట్ర నాయకులూ .ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ ఇన్చార్జ్ నూకల నరేష్ రెడ్డి. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్. పార్టీ కార్యాలయ ఇన్చార్జ్ అయిన గుండాల కృష్ణ.(ఆర్జేసీ కృష్ణ) తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్,రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ల సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సభ్యత్వాలను ఆన్లైన్ చేసి పార్టీ సబ్యులకు ప్రమాద భీమా వర్తింప జేయనున్నట్లు తెలిపారు. నమోదు ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతనిప్పు కృష్ణ చైతన్య, కె. ప్రసన్న కృష్ణ, రడం సురేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ పరిస్థితులను సమీక్షించిన గవర్నర్ డా.తమిళిసై

(మొదటి పేజీ తరువాయి)

ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ శాఖ జనరల్ సెక్రటరీ మదన్ మోహన్ రావుతో రాష్ట్రంలో రక్త నిల్వలు, రక్త దానం పై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో అవసరమైన మేరకు రక్త నిల్వలు, సరఫరా ఉండేలా చూడాలి. రక్త దాతలలో స్ఫూర్తి నింపి, రక్త దానానికి ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలి. ప్రాణాలను కాపాడటంలో రక్త దానం అత్యంతావశ్యకం అన్నారు. తాను ఎక్కడున్నా తెలంగాణ ప్రజల బాగోగుల కోసం నిరంతరం కృషిచేస్తున్నట్లు వివరించారు. తెలంగాణకు సంబంధించిన ప్రతి అంశాన్ని, ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు గవర్నర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సెక్రటరీ టు గవర్నర్ కె. సురేంద్ర మోహన్ గవర్నర్ తో పాటు పుదుచ్చేరి నుండి పాల్గొన్నారు. కాగా పక్షవాతం వచ్చి అనారోగ్యానికి గురైన భవాని అనే రాజ్ భవన్ ఉద్యోగిని పరిస్థితి తెలుసుకుని చలించిన గవర్నర్ మానవతా దృక్పథంతో ఆమెకు ఆర్థిక సాయం అందజేయాలని రాజ్ భవన్ అధికారులను ఆదేశించారు.

## బీజేపీకి ఎందుకు ఓటేయాలి:కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్సీ అభ్యర్థి పీవీ వాణి ముందుకు వచ్చారని తెలిపారు. ఏ ప్రభుత్వాలు చేయనన్ని ఉద్యోగ నియామకాలు చేశామని తెలిపారు. చిరుద్యోగుల శ్రమదోపిడి తగ్గించామన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి రూ. 100కోట్లు ఇచ్చామని కేటీఆర్ తెలిపారు.

## సదరన్ క్యాంపు లో సౌకర్యాలు కల్పించాలి

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్**
**అధికారులపై చర్యలు తీసుకోవాలి**
**క్యాంపు ఎదుట ప్రజా సంఘాలు, దివ్యాంగుల, ధర్నా**



ఆసిఫాబాద్, ఫిబ్రవరి 23ప్రజా పాలన ప్రతినిధి : దివ్యాంగుల కోసం నిర్వహిస్తున్న సదరన్ క్యాంపు లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని వివిధ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దివ్యాంగులకు ఆన్ లైన్ ద్వారా ఇచ్చిన తేదీ ప్రకారం మంగళవారం నిర్వహించిన సదరన్ క్యాంపుకు వచ్చిన దివ్యాంగులకు మధ్యాహ్నం రెండు గంటల వరకు కూడా క్యాంపు ప్రారంభం కాక పోవడంతో దివ్యాంగులు విసుగు చెంది క్యాంపు ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాకు వివిధ సంఘాల నాయ కులు మద్దతు తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ లు మాట్లాడుతూ మంగళవారం నిర్వహించిన క్యాంపులో కనీసం దివ్యాంగు లు కూర్చోడానికి టెంటు కూడా ఏర్పాటు చేయలేదని, నీటి వసతిని కూడా కనిపించలేదని, ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై సంబంధిత అధికారులు డీఎంహెచ్వో, సూపరిండెంట్ ల వద్దకు వెళ్లగా ఒకరిపై ఒకరు నిర్లక్ష్యంగా సమాధానాలు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సమస్యలపై పరిశీలిస్తే సంబంధిత అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మార్చి 12 వ తేదీన నిర్వహించే సదరన్ క్యాంపు లో నైనా పూర్తిస్థాయిలో దివ్యాంగులకు వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఒడిసెల కార్తీక్, టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి నైతం రాజు, ఎన్ పి ఆర్ డి జిల్లా కార్యదర్శి ఇస్లాం, దివ్యాంగులు పాల్గొన్నారు.

# న్యాయవాద దంపతుల హత్యను సిబిఐకి అప్పగించాలి

**ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ రావు**
**ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో**




ఆసిఫాబాధ్, ఫిబ్రవరి 23ప్రజాపాలన ప్రతినిధి : ఇటీవల జరిగిన హైకోర్టు న్యాయవాద దంపతులు గట్టు వామన్ రావు, నాగమణి లను నడి రోడ్డుపై, అందరూ చూస్తుండగానే, పట్టపగలు, దారుణంగా హత్య చేసిన నేరస్తులపై సిబిఐ కి అప్పగించి, హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, వివిధ సంఘాలతో కలిసి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ ఎదుట అంతర్రాష్ట్ర రహదారి పై గంట పాటు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా కేశవ్ రావు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో రోజురోజుకు హత్యా రాజకీయాలు కొనసాగుతున్నాయని, తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గడపవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. హైకోర్టు న్యాయవాద దంపతులు గట్టు వామన్ రావు, నాగమణి, లను అతి కిరాతకంగా హత్య చేసిన దుండగులను ఉరి తీసి శిక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఈ హత్య కేసును సిబిఐ చేత విచారణ జరిపించాలని, న్యాయవాద దంపతుల హత్య వెనుక ఉన్నటువంటి ఎంతటి వారినైనా ప్రతి ఒక్కరిని గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. రాష్ట్రంలో కొంతమంది నాయకుల దోపిడి, అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, అలాంటివారిని ప్రశ్నించే వారిని, దళిత యువకుడు ప్రేమించాడని లారీలతో తొక్కించి, చంపడం లాంటి ఎన్నో దురాచారాలపై న్యాయ పోరాటం చేసే న్యాయవాద దంపతులపై కుట్రపన్ని విచక్షణారహితంగా హత్య చేయడం హేయమైన చర్య అన్నారు. కిట్టి హత్యా రాజకీయాలను అరికట్టడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. న్యాయవాద దంపతులను హత్య చేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జాతీయ ఉపాధ్యక్షులు రజి హైదర్, జిల్లా కన్వీనర్ పూల బోయిన మొండయ్య, జిల్లా కోఆర్డినేటర్ రేగుంట మహేష్ మాదిగ, నాయకులు పొర్ల వెంకటేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నికోడే రవీందర్, కిషోర్, మహేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కమలానికి దగ్గరవుతున్న దేవగౌడ

బెంగళూర్, ఫిబ్రవరి 24, ప్రజాపాలన ప్రతినిధి :మొన్నటి వరకూ అధికారంలో ఉన్న పార్టీ వద్ద డబ్బుల్లేవట. నిధులు లేమి పార్టీని పట్టిపీడిస్తుందట. ఈ మాటలు అన్నది ఎవరో కాదు. జనతాదళ్ ఎస్ అధినేత దేవెగౌడ. త్వరలో జరగనున్న ఉప ఎన్నికల్లో తమ పార్టీ నుంచి ఎవరూ పోటీకి దిగడం లేదని దేవెగౌడ ప్రకటించడం రాజకీయంగా సంచలనంగా మారింది. కేవలం నాలుగు నియోజకవర్గాలకు జరిగే ఉప ఎన్నికలకు డబ్బులు లేకపోవడం కారణంగా చూపడం నమ్మశక్యంగా లేదు.సాధారణ ఎన్నికలయితే నిధుల సమస్య తలెత్తుతుంది. అదే ఉప ఎన్నికల్లో అయితే పార్టీ అభ్యర్థి ఎన్నికల ఖర్చును భరాయిస్తారు. పార్టీ పెద్దగా ఎన్నికల ఖర్చును పట్టించుకోదు. కానీ దేవెగౌడ డబ్బులు లేకపోవడంతోనే పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించామని చెప్పడం ఆ పార్టీలోనే చర్చకు దారితీసింది. ఉప ఎన్నికలకే ఇలా చేతులెత్తేస్తే మరో రెండున్నరేళ్లలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు పార్టీని ఎలా పరుగులు తీయిస్తారన్న సందేహాలు పార్టీ నేతల్లో తలెత్తుతున్నాయి.కర్ణాటకలో త్వరలో ఒక లోక్ సభ, మూడు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. బెళగావి లోక్ సభతో పాటు బసవ కల్యాణ్, సింధి, మస్కి అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. దేవెగౌడ పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపకపోవడానికి కారణాలపై అనేక విశ్లేషణలు వెలువడుతున్నాయి. బీజేపీకి లాభం చేకూర్చడం కోసమే దేవెగౌడ ఈ నిర్ణయం తీసుకున్నారని కూడా అంటున్నారు. కొంతకాలంగా దేవెగౌడ కుమారుడు కుమారస్వామి బీజేపీకి దగ్గరవుతున్నారు. బసవకల్యాణ్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి యడ్యూరప్ప కుమారుడు పోటీ చేయాలని భావిస్తున్నారు. ఈ మూడు నియోజకవర్గాలతో పాటు లోక్ సభ నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో యడ్యూరప్పకు విజయం అవసరం. అందుకోసమే దేవెగౌడ పార్టీ ఉప ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించిందన్న విమర్శలు విన్పిస్తున్నాయి. భవిష?యత్ లోనూ బీజేపీకి దగ్గరవ్వడానికి దే?వెగౌడ ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నట్లుంది.

## అభివృద్ధికి ఆమడదూరంలో ఎస్సీ ఉపకులాలు

### తెలంగాణ ఎస్సీ కులాల ఐక్యవేధిక రాష్ట్ర అధ్యక్షులు చింతల రాజలింగం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన): తెలంగాణలో ఎస్సీ ఉప కులాలు 30 లక్షల జనాభా ఉన్నారు కానీ ఎందులో నూ అభివృద్ధి చెందలేదని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కులాల ఐక్యవేధిక రాష్ట్ర అధ్యక్షులు చింతల రాజలింగం గౌరవ అధ్యక్షులు డాక్టర్. రాజమౌళి అన్నారు.



# అరుణుడిపై అడుగులు...

అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రయోగించిన రోవర్ 'పర్సవరన్స్' అంగారకుడిపై సురక్షితంగా దిగడం అరుణ గ్రహ పరిశోధనలో మరో ముందడుగుగా చెప్పవచ్చు. వివిధ దశలుగా పదేండ్లపాటు సాగే ప్రయోగాల వరంపర ఆశించినట్లుగా పూర్తయితే, అక్కడి నుంచి రాళ్లు, మట్టి నమూనాలు తీసుకురాగలిగితే అరుణగ్రహంతో పాటు మొత్తంగా సౌరకుటుంబం ఆవిర్భావంపై అవగాహన మరింత విస్తరిస్తుంది. భూగోళం పుట్టుక గురించి ఇప్పటిదాకా ఉన్న ఊహాజనిత సిద్ధాంతాల కన్నా కచ్చితత్వానికి దగ్గరగా ఉండే అంచనాలు, అవగాహనలు మన సొంతమవుతాయి. మొత్తంగా విశ్వ ఆవిర్భావంపైనే సరి కొత్త వెలుగులు ప్రసరించనున్నాయి. పర్సవరన్స్ అక్కడి పరిస్థితులను బట్టి అవసరమైన విధంగా స్పందిస్తూ, ఎదురైన సమస్యలను పరిష్కరించుకుంటూ నిర్దేశించిన లక్ష్యాలను నెరవేర్చగలదు. చిన్నపాటి కారు సైజులో ఉండే రోవర్‌కు ఒక హెలికాప్టర్‌ను కూడా అమర్చారు. దీనిలో అక్కడ చేపట్టాల్సిన పనులను బట్టి ఏడు రకాల ఉపకరణాలున్నాయి. అంగారకుని ఉపరితలం ఛాయాచిత్రాలను తీయటానికి, జూమ్ చేయటానికి ఇరవై 3-డి కెమెరాలు, అక్కడ వీస్తున్న గాలి వేగాన్ని అంచనా వేయటానికి, అక్కడ రాళ్లు, మట్టిని సేకరించేటప్పుడు వచ్చే శబ్దాలను నిక్షిప్తం చేయటానికి హంగులు ఉన్నాయి. రోవర్ సేకరించిన పదార్థాలు ఉండటానికి 43 కంటెయినర్లు అమర్చారు. వీటిని అంతరిక్షంలో నిర్దేశిత ప్రాంతంలో అట్టిపెట్టి, తర్వాత వాటిని భూమిమీదికి తీసుకొస్తారు. వాటి అధ్యయనాలతో అక్కడున్న నీటి జాడలతో జీవజాలం ఉన్న దాఖలాలపై అంచనాకు రావచ్చు. నిశీధి ఆకాశంలో మిరిమిట్లు గొలిపే కాంతితో అన్నింటికన్న పెద్దదిగా మనకు కనిపించే అరుణ గ్రహం గురించి మానవునికి ఆదినుంచీ మక్కువ ఎక్కువ. అంగారకుని గురించి తెలుసుకోవాలన్న తపన నేటిది కాదు. భూమికి దగ్గరగా ఉండడం..దాదాపుగా భూమిని పోలిన వాతావరణం ఉండడం?గతంలో ఎప్పుడో అక్కడ జీవం ఉన్నది అనడానికి ఆనవాళ్ళు ఉన్నాయన్న సంకేతాలు ఇలాంటి అనేక అంశాలే మార్స్ ఆ ప్రత్యామ్నాయం అన్న నిర్ధారణకి రావడానికి కారణం అన్న వాదన కూడా ఉంది. ఇప్పటికే అనేక రోవర్లు మార్స్ మీద చక్కర్లు కొట్టి జీవజాలానికి సంబంధించిన అనేక ఆనవాళ్ళు పంపాయి. పాత్ ఫైండర్, ఫోనిక్స్, వీకింగ్ 1, 2. ఆపర్చునిటీ, క్యూరియాసిటీ, స్పిరిట్..తాజాగా పర్సీవరెన్స్. ఇప్పటి వరకూ పంపిన రోవర్ల కంటే తాజాగా పంపిన పర్సీవరెన్స్ ఎంతో భిన్నమైంది. గతంలో పంపిన రోవర్లు నిర్ణీత కాల వ్యవధిలో మార్స్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోల తో పాటు అక్కడ నేల మీద ఉన్నఅనేక రకాల ఖనిజాలకు సంబంధించిన వివరాల్ని(డేటా) భూమికి పంపేవి. అవి మార్స్ మీద ప్రయాణించే క్రమంలో కొండలు, గుట్టలు, లోయలు లాంటివి దాటడానికి చాలా ఇబ్బందులు ఎదురయ్యేవి. కాని తాజాగా పంపిన పర్సీవరెన్స్ లో ఒక డ్రోన్ లాంటి పరికరం ఉంది..ఉదాహరణకి ఒక కొండ లాంటి ప్రాంతాన్ని రోవర్ ఎక్కాల్సిన పరిస్థితి వస్తే, పర్సీవరెన్స్ కిందనే ఉండి తన తో ఉండే డ్రోన్ ని పైకి పంపించి ఎత్తయిన ఆ ప్రాంతం నుంచి సమాచారాన్ని సేకరించి మళ్ళీ తిరిగి రోవర్ మీదకు వచ్చి చేరడం ద్వారా ఆ డేటాని పర్సీవరెన్స్ కి తద్వారా అది భూమికి చేరడానికి సులువైన మార్గం ఉంది. అంతే కాదు పర్సీవరెన్స్ మార్స్ మీద నుంచి అనేక రకాల శాంపిల్స్ ని సేకరించి వాటిని తీసుకుని స్వయంగా భూమికి తీసుకు రావాల్సి ఉంది. అది కూడా మిషన్ పర్సీవరెన్స్ లో ఒక కీలక ఘట్టం. అదే కనుక జరిగితే మార్స్ ఉపరితలాన్ని, మార్స్ లోపల ఉన్న ఖనిజాల లాంటి మూలకాల గురించి స్వయంగా మన శాస్త్రవేత్తలు పరిశోధించడానికి అవకాశం ఉంటుంది.మార్స్ మీద ఇప్పటికే విపరీతమైన రేడియేషన్ ఉందని దాని వల్లే అక్కడ సముద్రాలు, నీరు, జీవజాలం అంతరించిపోయాయని శాస్త్రవేత్తల విశ్వాసం. ఈ వాదనలో కూడా ఎంత నిజం ఉందో కూడా పర్సీవరెన్స్ భూమి మీదకు తీసుకువచ్చే శాంపిల్స్ ని అధ్యయనం చేయడం ద్వారా ఒక స్పష్టతకు వచ్చే వీలుంది.ఇదంతా ఇప్పటి వరకూ జరుగుతున్న, జరగబోతున్న మార్స్ అధ్యయనానికి సంబంధించిన అంశాలు..అయితే ఇంతకీ మార్స్ మీద మనకెందుకంత ఉత్సుకత అనే విషయంలో ఒక భిన్నమైన వాదన కూడా ఉంది. ఎవరికైన సొంత ఊరి మీద మమకారం ఉండడం సహజమేకదా అన్నది ఈ థియరీ. మార్స్ మన సొంత ఊరా? మనది భూమి కదా..మార్స్ ఎలా అవుతుంది మన సొంత ఊరు అంటే?అవును అని సమాధానం చెప్పే శాస్త్రవేత్తలు చాలా మంది ఉంది ఉన్నారు. డార్విన్ జీవ పరిణామ క్రమ సిద్ధాంతం అందరికీ తెలిసిందే. చిన్నప్పటి నుంచి పుస్తకాలలో చదువుకుంటూనే ఉన్నాం. ఏక కణ జీవి నుంచి మొదలైన మనిషి కోతి నుంచి ఎలా పరిణామం చెందుతూ వచ్చాడు అన్నది డార్విన్ థియరీ సారాంశం. పరిణామక్రమంలో కోతి నుంచి మనిషి ఎలా పరివర్తన ఉందాడు అన్నది డార్విన్ మహాశయుడు చెప్పిన సిద్ధాంతం. కానీ, ఈ థియరీని మొదటి నుంచి వ్యతిరేకించే శాస్త్రవేత్తలు చాలా మందే ఉన్నారు. దాదాపు 3 కోట్ల జీవజాలాలకి ఈ భూమితో సంబంధం ఉంది. వీటి వల్ల భూమికి ఎలాంటి ప్రమాదం లేదు. భూమితో ప్రత్యక్షంగా పరోక్షంగా వీటన్నింటికీ విడదీయలేని అవినాభావన సంబంధం ఉంది కానీ ఒక్క మనిషి మాత్రమే ఈ భూమి మీద తేడా. మనిషి వల్లే భూమికి ముప్పు పొంచి ఉన్న మాట కూడా నిజం. ఎందుకంటే మనిషిది కాదు ఈ భూమి. మనిషి ఈ భూమికి ఏలియన్. అంటే ఇతర గ్రహాల నుంచి వచ్చి ఇక్కడ ఆవాసం ఏర్పాటు చేసుకున్నాడు. కానీ, కొన్ని వేల సంవత్సరాల్లో ఎక్కడో మధ్యలో ఎక్కడో ఒక సారి దాదాపు మనిషి భూమి మీద అంతరించిపోయే పరిస్థితి రావడం, తద్వారా తాను ఎక్కడ నుంచి ఇక్కడకు వచ్చాను అన్న ఆనవాళ్ళు లేకుండా పోవడం, మిగిలిన కొద్ది మంది ఆ పాత ఆధారాలను కోల్పోవడంతో లింక్ కట్ అయిపోయింది అన్నది ఒక వర్గం శాస్త్రవేత్తల విశ్వాసం. అయితే మనిషి వచ్చింది మార్స్ మీద నుంచేనని, త్వరలోనే ఈ ఆనవాళ్ళని స్పష్టంగా గుర్తించగలుగుతామని ప్రస్తుతం మార్స్ మీద తిరుగుతున్న రోవర్ల తరువాత స్వయంగా మనిషి మార్స్ మీదకు వెళ్ళేనాటికి, మార్స్ కి మనిషి కి ఉన్న సంబంధం తిరిగి కనుగొనగలుగుతామని ఈ శాస్త్రవేత్తల విశ్వాసం. అయితే దానికి ఖచ్చితంగా మనిషి మార్స్ మీద అడుగు పెట్టాలిఈ గ్రహం విషయమై ఎన్నో సినిమాలు, నవలలు వచ్చాయి. అంగారకునిపైకి గతంలో పంపిన అంతరిక్షనౌకల్లో సగానికి పైగా విఫలమయ్యాయి. ఆశించిన ఫలితాలు అందివ్వలేకపోయాయి. కొన్ని మాత్రం అక్కడ నీటి ప్రవాహ జాడలున్నట్లు ఛాయా చిత్రాలు పంపాయి. సుమారు 350 కోట్ల ఏండ్లకిత్రం అక్కడ పెద్ద సరస్సు ఉన్న జాడ ఆ ఫోటోల ద్వారా తెలిసి వచ్చింది. పెద్ద నీటి తొట్టి ఆకారంలో ఉన్న ఆ ప్రాంతంలోనే ఇప్పుడు పర్సవరన్స్ దిగింది. ఏడు నెలలు కండ్లల్లో వత్తులేసుకొని రాత్రింబగళ్లు రోవర్ గమనాన్ని పర్యవేక్షిస్తూ, గమన మార్గాన్ని నియంత్రిస్తూ, నిర్దేశిస్తూ ఎట్టకేలకు అనుకున్న ప్రాంతంలో పర్సవరన్స్‌ను దించగలిగారు. ఈ రోవర్ సేకరించే సమాచారంతో మానవులు ఈ గ్రహంపై పెట్టుకున్న ఆశలు చిగురిస్తాయని ఆశిద్దాం.

# కాసులు కురిపిస్తున్న ఇసుక..!

కరీంనగర్, ఫిబ్రవరి 24, ప్రజాపాలన ప్రతినిధి :కరీంనగర్ జిల్లాలోని 13 ఇసుక రీచ్‌ల ద్వారా ఇసుక సరఫరా చేస్తున్నారు. 2020 ఫిబ్రవరి 16న జిల్లాలో ప్రభుత్వ పనుల కోసం, 2020 మార్చి 16న గృహ నిర్మాణ వినియోగదారుల కోసం రీచ్‌లను ప్రారంభించి సాండ్ టాక్స్‌ను ప్రవేశ పెట్టారు. అధికారికంగా గుర్తించిన ఈ రీచ్‌ల ద్వారా ఇసుకను తరలించేందుకు 1,406 ట్రాక్టర్లు రిజిస్ట్రేషన్ చేశారు. మీ సేవ కేంద్రాలు, యాప్‌ల ద్వారా ఇసుక బుక్ చేసుకున్న ట్రాక్టర్ల యజమానులకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) హైదరాబాద్ ద్వారా ఇసుక అలాట్ చేస్తున్నారు. ఇందుకు ప్రభుత్వ ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలకు ప్రాధాన్యమిస్తున్నారు. ఇండ్లు నిర్మించుకుంటున్న యజమానులకు రోజుకు ఐదు ట్రాక్టర్ల ఇసుక సరఫరా చేస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో తెలంగాణ ఇసుక విధానం ద్వారా ప్రభుత్వ



పనులకు 15,327 ట్రాక్టర్లు అంటే 45,960 క్యూబిక్ మీటర్ల ఇసుకను, ప్రైవేట్ గృహ నిర్మాణాలకు 80,315 ట్రాక్టర్లు అంటే 2,40,945 క్యూబిక్ మీటర్ల ఇసుకను సరఫరా చేసినట్లు మైనింగ్ అధికారులు చెబుతున్నారు. ఈ ఇసుక విధానం ద్వారా రోజుకు జిల్లాలోని 1,500 నుంచి 2 వేల మంది కూలీలకు ఉపాధి లభిస్తున్నది.మన ఇసుక విధానం ప్రవేశ పెట్టిన తర్వాత మొత్తం రూ.42 కోట్ల 11 వేల 19 ఆదాయం వచ్చినట్లు మైనింగ్ ఏడీ సత్యనారాయణ తెలిపారు. ఇందులో ట్రాక్టర్ ఓనర్స్, లేబర్ కోసం రూ.18,96,27,825, డీఎంఎఫ్‌కు రూ.33,05,268, ఎస్ఎంఈటీకి రూ.2,20,03,610, ఐటీకి రూ.2,20,316, ఫీజ్ అమౌంట్ కింద రూ.1,10,13,120, విలేజ్ ఫండ్ కింద రూ.21,36,40,835 చెల్లింపులు జరిపామన్నారు. కాగా, ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నారు. 2019-20లో 645 కేసులు నమోదు చేసి రూ.91,36,935, 2020-21లో ఇప్పటి వరకు 284 కేసులు నమోదు చేసి రూ.25,94,730 జరిమానా విధించారు.ఇసుక రీచ్‌లు నిర్వహిస్తున్న గ్రామాలకు మంచి ఆదాయం సమకూరుతున్నది. 2020 ఫిబ్రవరి 16 నుంచి ఈ ఏడాది జనవరి 31 వరకు ఆయా గ్రామాలకు సీనరేజ్ నిధులను జమ చేశారు. ఇందులో చేగుర్తి (కరీంనగర్ రూరల్) రూ.9,14,500, బొమ్మకల్ (కరీంనగర్ రూరల్) రూ.20,28,500, లింగాపూర్ (మానకొండూర్) రూ.12,78,900, వెల్ది (మానకొండూర్) రూ.11,28,300, ఊటూరు (మానకొండూర్) రూ.10,97,600, చల్లూరు (వీణవంక)రూ.11,41,100, తనుగుల (జమ్మికుంట) రూ.2,65,300, రామంచ (చిగురుమామిడి) రూ.3,86,100, రేణికుంట/ కొత్తపల్లి (తిమ్మాపూర్) రూ.2,40,100, చొక్కారావుపల్లి (గన్నేరువరం) రూ. 54,500, ఇప్పలపల్లి (వీణవంక) రూ.1,00,500, మల్లారెడ్డిపల్లి (వీణవంక) రూ.79,400, శ్రీనివాసనగర్ (మానకొండూర్)కు రూ.2,99,100 జమ చేసినట్లు మైనింగ్ ఏడీ సత్యనారాయణ తెలిపారు. కాగా, ఈ ఏడాది కొత్తగా కరీంనగర్ మండలం ఇరుకుల్లలో ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేశారు.

# కంది రైతులకు గోనె సంచెలు

నల్గొండ, ఫిబ్రవరి 24, ప్రజాపాలన ప్రతినిధి :నల్గొండ జిల్లాలో ఒకే కొనుగోలు కేంద్రం కావడంతో వివిధ ప్రాంతాల నుండి వస్తున్న ధాన్యం వాహనాలతో మార్కెట్ యార్డు కిక్కిరిసిపోతోంది. ధాన్యం తీసుకువచ్చిన రైతులకు మార్కెట్ సిబ్బంది టోకెన్లు ఇచ్చి లోపలికి అనుమతిస్తున్నారు. మూడు రోజుల క్రితం తీసుకువచ్చిన ధాన్యాన్ని గోనె సంచుల కొరతతో ఇప్పటి వరకు తూకం వేయలేదు. సోమవారం భారీ స్థాయిలో ధాన్యం రావడంతో గోనె సంచులు సరిపడా లేక తప్పని పరిస్థితులలో మంగళవారం, బుధవారం కొనుగోళ్లు నిలిపివేశారు. ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటి వరకు సుమారు 15,500 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. బయట దళారులు క్వింటాలకు రూ.4200-రూ.4500 మధ్య కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.5050 చెల్లిస్తుండడంతో మార్కెట్‌లో అమ్మకానికే రైతులు మొగ్గుచూపుతున్నారు. కాగా మార్కెట్‌లో ఇప్పటికే సుమారు 3000 క్వింటాళ్ల తూకం వేయని ధాన్యం ఉందంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా సిబ్బందిని, తూకం వేసే కాంటాలను పెంచి ధాన్యాన్ని తూకం వేసిన తరువాతనే మిగతా రైతులకు టోకెన్లు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మార్కెట్ రైతులకు సౌకర్యాలు మెరుగపర్చాలన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు 15 రోజులలో డబ్బులు ఖాతాలో జమచేస్తామని చెబుతున్నా జాప్యం జరుగుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు.


**PADMAVATHI CO-OPERATIVE URBAN BANK LTD.**
Estd. 1998
(T.A.1454)
H.No.4-3-188 & 189, First Floor, Hill Street, Mahankali Street, Secunderabad-500 003,
Ph: 040-2789 6789, 2781 0234;
E-mail:care@padmavathibank.com
**EXTENSTION COUNTER**:
St. Domnics High School, Saleemnagar, Malakpet, Hyderabad- 500 036, Ph:040-2455 1407

**NOTICE OF THE SPECIAL ANNUAL GENERAL BODY MEETING**

Notice is hereby given that the **Special General Body Meeting of Padmavathi Cooperative Urban Bank Ltd.,** (T.A.1454) will be held on **Sunday the 14.03.2021 at the Bank premises at D.No. 4-3-188 & 189, Ist floor, Hill Street, Mahankali Street, Secunderabad - 500 003 at 11.30 A.M.** to transact the following business.

1. To review the performance of the Bank for the period from 01.09.2020 to 28.02.2021;
2. To approve admission of members, allotment of shares and refund of share capital from 01.09.2020 to 28.02.2021.
3. To approve the loans and advances sanctioned from 01.09.2020 to 28.02.2021.
4. To approve investment of surplus funds / withdrawals in term deposits with other Banks, Mutual Funds from 01.09.2020 to 28.02.2021.
5. To approve and ratify the actions taken by the Board from 01.09.2020 to 28.02.2021.
6. To appoint Statutory Auditors for the year 2020-2021.
7. To consider any other subject with the permission of the Chairman.

**(By order of the Board of Directors)**
**Place : Secunderabad** **Sd/-**
**Date : 25.02.2021** **(C.Venkateshwar Rao)**
**Chairman**

Note:
If any clarification is required in General Body, 7 days advance intimation may please be given to the Bank. Admission is restricted to members only.



**పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)**
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(An Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నాం. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాకులు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి సాదిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాలలో ఏ ఒక్కటి నచ్చినా www.ambedkarrajaneethi.com వెబ్‌సైట్ ద్వారా మీ కుటుంబ సభ్యులందరు మెంబర్స్‌గా చేరండి. సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే సాధించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**కనీసం ఏడు (7) కులాల నుండి 21 మంది ప్రతినిధులతో ప్రతి కమిటీ నిర్మాణం జరుగును.**
తెలంగాణ రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయి కమిటీలలో చేరాలని అసక్తి ఉన్నవారు
**సంప్రదించగలరు.**

తెలంగాణ రాష్ట్ర కమిటి
రాష్ట్ర కన్వీనర్ : డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య సెల్ 9949012535, 9494512535
అడిషనల్ కన్వీనర్ : అరెపల్లి రాజేందర్ సెల్ : 9440918371
కోశాధికారి : డి. గోవార్ధన్ సెల్ : 9963300551
కో-కన్వీనర్స్
రుంజ ప్రేమ్ కుమార్ సెల్ : 9494447580
పెండ్యాల అనంతయ్య సెల్ : 9849361492
కె. అశోక్ కుమార్ సెల్ : 7207897749
ఉప్పు సత్యనారాయణ సెల్ : 8688300704
మల్లెల రామనాథం సెల్ : 9346939481
డాక్టర్ గుండు కిష్టయ్య ముదిరాజ్ సెల్ : 9948335870

Central Working Committee Members :
జె.బి. రాజు బహుజన IIS-vrs, ప్రొ॥ ఆర్. శ్యాం సుందర్, దూలపల్లి వాణి
నిశాంత్ బహుజన, అరెపల్లి మోహన్, డా॥ ఎన్. వెంకటేశ్వర్లు
నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs
అంబేడ్కర్ టి.వి. డైరెక్టర్స్
అరెపల్లి రాజేందర్, జి. కెన్నిబాబు, సయ్యద్ జుబేర్ అహ్మద్
ఎన్. కోటేశ్వరరావు, నాగుల శ్రీనివాస్ యాదవ్, బురాన్ ప్రభాకర్, భీమారావు

జై భీమ్ జై ఫూలే జై భారత్

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 25, ఫిబ్రవరి 2021

# పెట్రోల్ ధరల పెరుగుదలపై ఎందుకీ ఉదాసీనత!

ప్రధానమంత్రిగా మోదీ పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి దేశంలో వరుసగా పెట్రోలు, డీజిలు ధరలు పెరుగుతూనే వస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే లీటరు ధర సమీప భవిష్యత్తులో రూ.150కు కూడా చేరుకోవచ్చని సంకేతాలు వెలువడుతున్నాయి. పెట్రోలియం ఉత్పత్తుల పర్యవేక్షణ అంతా కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉండడంతో ప్రజల ముందు కేంద్ర ప్రభుత్వమే దోషిగా నిలబడవలసి వస్తున్నది. అయితే కేంద్రం తన బాధ్యత ఏమీ లేదన్నట్లు రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న స్థానిక పన్నుల కారణంగానే ధర పెరుగుతోందని అంటోంది. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు తగ్గటమన్నది రాష్ట్ర ప్రభుత్వాల చేతుల్లోనే ఉన్నదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోదీ ఒక అడుగు ముందుకేసి గత ప్రభుత్వాలు ఇంధనం రంగంలో స్వయంసమృద్ధి సాధించడం పట్ల శ్రద్ధ చూపకపోవడమే నేటి పరిస్థితికి కారణమంటున్నారు. అదీగాక, 85శాతం చమురు, 53శాతం గ్యాస్ అవసరాలకు దిగుమతులపై ఆధారపడటం వల్లనే ఈ విధంగా ధరలు పెరుగుతున్నాయని ప్రధాని వ్యాఖ్యానించారు. వాస్తవానికి మన దేశంలో చమురు ధరలు పెరగడానికి, అంతర్జాతీయ పరిణామాలకు అసలు సంబంధం లేదు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు చాలావరకు స్థిరంగా ఉన్నాయి. అదే విధంగా డాలర్ – రూపాయి మారకం విలువ కూడా స్థిరంగా ఉంటున్నది. దేశంలో పెరుగుతున్న పన్నుల భారమే ధరల పెరుగుదలకు కారణమన్నది నిర్వివాదాంశం. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి దేశ ప్రజలను వంచిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వస్తున్న అభ్యంతరాల కారణంగా పెట్రోలియం ఉత్పత్తులను జిఎస్టీ పరిధిలోకి తేలేకపోతున్నామని కేంద్ర నిస్సహాయత వ్యక్తం చేస్తున్నది. అదే నిజమైతే కనీసం బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎందుకు పన్నులు తగ్గించే ప్రయత్నం చేయడం లేదు? కేంద్రం ఎక్కువగా సెస్సు, సర్?ఛార్జీల పేర్లతో పన్నులు వేస్తూ ఉండడంతో వాటిల్లో రాష్ట్రాలకు వాటాలు లభించడం లేదు. ఇక రాష్ట్రాలు కూడా వ్యాట్, సెస్సుల రూపంలో ఇష్టంవచ్చినట్లు పన్నులు వేస్తున్నాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు గత ఏడేళ్లలో 40శాతం తగ్గినా మన దేశంలో మాత్రం 40శాతానికి పైగా ధరలు పెరగడం గమనిస్తున్నాం. ప్రస్తుతం కేంద్రం లీటరు పెట్రోలుపై రూ.32, డీజిలుపై రూ.32 చొప్పున వివిధ రకాల పన్నులు వసూలు చేస్తున్నది. ఒక సంవత్సరం క్రితం ఇవి పెట్రోలుపై రూ.20, డీజిలుపై రూ.16 మాత్రమే ఉన్నాయి. అంటే పెట్రోలుపై సుమారు 60 శాతం, డీజిలుపై 100 శాతం మేరకు పన్నులు పెంచింది. ఇక రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఉత్పత్తుల ధరలపై కొంత శాతాన్ని వాటాగా విధిస్తూ ఉండడంతో పన్నులు పెంచకుండానే ఆ ఉత్పత్తులు ధరలు పెరిగినప్పుడల్లా అదనపు ఆదాయం పొందుతున్నాయి. ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం పెట్రోలుపై 36శాతం, డీజిలుపై 26 శాతం వ్యాట్ వసూలు చేస్తున్నది. వ్యాట్‌కు తోడుగా పెట్రోలుపై లీటరుకు రూ.1.50, డీజిలుపై రూ.1.75 చొప్పున అదనంగా రోడ్ సెస్సు వసూలు చేస్తున్నది. పెట్రోలియం ప్లానింగ్ అండ్ ఎనాలిసిస్ సెల్ (పిపిఎసి) అందిస్తున్న గణాంకాల ప్రకారం గత ఆరేళ్లకు పైగా మొదటి ఆరు నెలల్లో పెట్రోలియం పన్నుల నుంచి కేంద్ర ప్రభుత్వం రూ.19.33 లక్షల కోట్ల ఆదాయాన్ని పొందింది. రాష్ట్ర ప్రభుత్వాలు రూ.12.5 లక్షల కోట్ల ఆదాయంతోపాటు, కేంద్రానికి లభించిన ఆదాయంలో, ముఖ్యంగా కస్టమ్ సుంకాల నుంచి, కార్పొరేట్ పన్నుల నుంచి 45 శాతం వాటా పొందాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ప్రతి ఏటా రూ.5లక్షల కోట్లకు పైగా పెట్రోలియం ఉత్పత్తులపై ఆదాయాన్ని పొందుతున్నాయి. 15వ ఆర్థిక కమిషన్ సిఫార్సుల ప్రకారం ఉమ్మడి పన్నులలో రాష్ట్రాలకు 41శాతం వాటా ఇవ్వవలసి ఉండగా, కేంద్రం సెస్సు, సర్?ఛార్జీల రూపంలో ఎక్కువగా వసూలు చేస్తుండడంతో ఆచరణలో రాష్ట్రాలకు 30శాతం వాటా మాత్రమే లభిస్తున్నది. అందుకనే ఈ అంశం కేంద్రం, రాష్ట్రాల మధ్య వివాదాలకు కారణం అవుతున్నది. కేంద్రం రాష్ట్రాల ప్రయోజనాలను పట్టించుకోకుండా తన ఆదాయ వనరులను విస్తరించుకోవడం పట్లనే ఆసక్తి చూపుతున్నట్లు స్పష్టం అవుతున్నది. పెట్రోలియం ధరల పెరుగుదలకు మరో ప్రధాన కారణం- దేశంలో ప్రభుత్వరంగంలో ఉన్న నాలుగు చమురు కంపెనీల నిర్వహణ వ్యయం ప్రపంచంలోని చమురు కంపెనీలు అన్నిటికన్నా ఎక్కువగా ఉండడమే. ఈ కంపెనీల పాలక వర్గాల్లో రాజకీయపరమైన నియామకాలు అవుతూండటంతో సమర్థవంతమైన యాజమాన్యానికి అవకాశం ఉండడం లేదు. ఈ కంపెనీలు తమ నిర్వహణ వ్యయంలో 5 నుండి 10 శాతం తగ్గించుకున్నా, పెట్రోలు, డీజిలు ధరలను గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుంది.

# వాణీదేవికి అవకాశం... పీవీకి గౌరవం



తెలంగాణ ఎన్నో విషయాల్లో భిన్నంగా ఉంటుంది. అభివృద్ధి, సంక్షేమ పథకాల విషయంలో దేశానికి మార్గదర్శిగా ఉంటోంది. సామాజిక, రాజకీయ అంశాల్లో ఎప్పటికప్పుడు ప్రత్యేకతను చాటుకుంటోంది. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల నిర్లక్ష్యంతో మన ప్రత్యేకతలు, గొప్పదనాలు మరుగునపడిపోయాయి. ఎందరో దార్శనికుల గొప్పదనం ఎవరికీ తెలియకుండా పోయింది. అలాంటి గొప్ప నేతలకు టిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తింపు ఇస్తోంది. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన పరిపాలనాదక్షుడు పీవీ నరసింహారావు విషయంలోనే ఉమ్మడి రాష్ట్రంలో ఇలాగే జరిగింది. భారతదేశం ఇప్పుడున్న స్థితికి కారణం పీవీ నరసింహారావే. ఆయన మొదలుపెట్టిన సంస్కరణలు, విధానాలతోనే మన దేశం ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలుస్తోంది. అంతటి గొప్ప నేత పీవీ కీర్తిని ఇప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచానికి చాటి చెబుతున్నారు. పివి నరసింహారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఏడాదిపాటు అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పీవీ గొప్పదనం, దార్శనికత, పరిపాలనాదక్షత గురించి తెలంగాణ సమాజంతో పాటు ప్రపంచవ్యాప్తంగా అందరికీ తెలుస్తోంది. దేశం గర్వించదగ్గ మేధావి, పరిపాలనాదక్షుడు పీవీ తెలంగాణ బిడ్డ కావడం మనకు గొప్ప గుర్తింపు. సంస్కరణలతో ఆధునిక భారత నిర్మాతగా పేరొందిన పీవీ ప్రభను విశ్వవ్యాప్తం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. పీవీకి భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది. దీనికోసం కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెస్తోంది. అలాగే పీవీ స్వగ్రామం వంగరలో, వరంగల్, హైదరాబాద్‌లలో పీవీ స్మారకాలను నిర్మిస్తోంది. వీటితో పాటు పీవీ కుటుంబానికి గుర్తింపు తెచ్చే ప్రక్రియలో భాగంగా ఆయన కుమార్తె వాణీదేవికి హైదరాబాద్-%--%రంగారెడ్డి-%--%మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థిగా కేసీఆర్ అవకాశం ఇచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఒక ప్రధాన రాజకీయపార్టీ మహిళకు అవకాశం ఇవ్వడం అరుదైన విషయం. ఎమ్మెల్సీ అభ్యర్థిగా వాణీదేవి ఎంపిక హర్షణీయం. రాజకీయ నిర్ణయమే అయినా ఇది పీవీ నరసింహారావు పట్ల, వారి కుటుంబం పట్ల కేసీఆర్‌కు, టీఆర్ఎస్ పార్టీకి ఉన్న గౌరవాన్ని తెలియజేస్తోంది. పీవీ కుటుంబ నేపథ్యాన్ని చూసినప్పుడు ఎమ్మెల్సీ పెద్ద పదవి ఏమీ కాదు. పీవీ భారతదేశానికి చేసిన సేవకు కృతజ్ఞతగా దీన్ని భావించాలి. తెలంగాణ భూమిపుత్రుడు పీవీని మనందరం స్మరించుకుని, గౌరవించుకోవడానికి ఇది సరైన తరుణం. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులను, భూమిపుత్రులను గౌరవించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. రాజకీయంగా పదవులను ఇచ్చే విషయంలోనూ ఇది ఎప్పుడూ జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి జరుగుతున్న ఈ పరంపరలో భాగంగానే కేసీఆర్ ప్రభుత్వం ఇటీవలే ప్రజా వాగ్గేయకారుడు గోరటి వెంకన్నను శాసనమండలి సభ్యుడిగా నియమించింది. పీవీ కుమార్తె వాణీదేవి ఏ రోజు ఆ దర్పాన్ని ప్రదర్శించలేదు. క్రమశిక్షణతో ఎదిగిన వ్యక్తి ఆమె. తండ్రి దేశంలోనే అత్యున్నత పదవిని అధిష్టించినా ఏ రోజూ రాజకీయ అవకాశాల కోసం ప్రయత్నించలేదు. స్వతహాగా కళాకారిణి, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన వాణీదేవి మంచి వ్యక్తిత్వం ఉన్న మహిళ. విశాల భావాలు కలిగిన విద్యావేత్త. సైన్స్, ఆర్ట్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కాలేజీలతో పాటు స్కూలు, కాలేజీలను ఏర్పాటుచేసి విద్యారంగంలో అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. ఉన్నత విద్యావంతురాలైన ఆమె ప్రతిష్ఠాత్మక జెఎన్‌టియులో లెక్చరర్‌గా బోధనలు చేశారు. ప్రతిభతో ఎన్నో పురస్కారాలను పొందారు. అందుకే ఎమ్మెల్సీ అభ్యర్థిగా వాణీదేవి ఎంపికపై అన్ని వర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. దేశానికి ఎంతో చేసిన పీవీని, ఆయన కుటుంబాన్ని రాజకీయ కారణాలతో అవమానాలకు గురిచేసిన సందర్భాలను మనం మర్చిపోలేం. వాణీదేవికి ఇచ్చిన ఈ అవకాశం అలాంటి వాటికి ముగింపు పలుకుతూ, పీవీ గొప్పతనాన్ని ఇప్పటి తరానికి తెలిపేలా ఉంది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా వాణీదేవిని ఎంపిక చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు. వాణీదేవికి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో అవకాశం ఇవ్వడాన్ని అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా స్వాగతించాలి. ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా సహకరించాలి. ఆమెను ఎమ్మెల్సీగా ఎన్నుకుని తెలంగాణ సమాజం తమ గొప్పదనాన్ని చాటాలి. తెలంగాణ పట్టభద్రులు, మేధావులు రాజకీయ పార్టీలపై ఒత్తిడి తెచ్చి మిగిలిన అభ్యర్థులు పోటీ నుంచి విరమించుకునేలా చూడాలి. అయినా రాజకీయాలకు ప్రాధాన్యత ఇచ్చి ఇతర పార్టీలు పోటీలో ఉంటే వాణీదేవి ఘనవిజయం సాధించేందుకు అందరం సహకరించాలి. ఆర్థిక సంస్కరణలతో మన దేశం అభ్యున్నతికి కృషి చేసిన పీవీకి ఇదే మనం ఇచ్చే శతజయంతి ఉత్సవ కానుక అవుతుంది.

# చీకటి బతుకుల్లో వెలుగు దివ్వె



కష్టాలకు కుంగిపోని ధీరవనిత, మానవీయ విలువలు వెలుగొందే సమున్నత సమాజ నిర్మాణానికి అంకితమయిన ఉదాత్తురాలు జె. ఈశ్వరీబాయి. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌తో పాటు, హైదరాబాద్ ప్రాంతంలో పేదరికంతో మగ్గిపోతున్న అభాగ్యులను, అజ్ఞానం, అంటరానితనం, అవిద్య మొదలైన వాటి నుంచి విముక్తి చేసి వారి జీవితాల్లో వెలుగు నింపడానికి సంకల్పించిన కట్ట రామక్క, బిఎస్ వెంకట్రావు, వాల్తాటి శేషయ్య, అరిగె రామస్వామి, భాగ్యరెడ్డివర్మ, శ్యామ్‌సుందర్ మొదలైన నిస్వార్థ సేవావ్రతులు ఈశ్వరీబాయి ఆలోచనలను ప్రభావితం చేశారు. మెరుగైన సమాజం కోసం స్వప్నించిన ఆమె సికింద్రాబాద్ ప్రాంతంలో పేదల కోసం పాఠశాలలను, చిలకలగూడ మురికివాడలో రక్షిత మంచినీటి కోసం నర్మార్ నల్లాలను ఏర్పాటుచేయించి వారిలో ఒకరై జీవించారు. ప్రజాజీవితంలో ఆమె చేసిన త్యాగం ఎప్పుడూ వృథా కాలేదు. దళిత మహిళగా ప్రజాక్షేత్రంలో ప్రతిక్షణం ప్రజాక్షేమాన్నే ఆమె కాంక్షించారు. అందువల్లే, 1951లో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ఈశ్వరీబాయిని ప్రజలు ఎన్నుకున్నారు. ఆ రోజుల్లో ప్రజలను, రాజకీయాలను ప్రభావితం చేయగల ప్రధాన రాజకీయ పార్టీలు ఉన్నప్పటికీ ప్రజాభీష్టం ఈశ్వరీబాయి వైపు మొగ్గటం ఆమె నిస్వార్థ రాజకీయ ప్రజాజీవితానికి నిదర్శనం. సంప్రదాయం, కట్టుబాట్ల నడుమ స్త్రీలు చదువుకోవడమే అభ్యంతరకరంగా ఉన్న రోజుల్లో, ఈశ్వరీబాయి రాజకీయ ప్రస్థానానికి ఆమె కుటుంబమే అండగా నిలబడి ప్రోత్సహించింది. సికింద్రాబాద్‌లో రైల్వే ఉద్యోగం చేస్తున్న సోదరుడు కిషన్‌కి ట్రేడ్ యూనియన్లతో పనిచేసిన అనుభవం ఉండటం వల్ల, తన వ్యూహాత్మక రాజకీయాలకు అతడు తోడు కావడం రాజకీయ రణ క్షేత్రంలో ఆమెకు పదునైన ఆయుధం లభించినట్లయింది. ప్రతిపక్షంలో ఉన్నా, పాలకపక్షంలో ఉన్నా, ప్రజాపక్షమే తన చివరి శ్వాసగా ఈశ్వరీబాయి జీవించారు. ప్రజాప్రతినిధిగా, కార్పొరేటరుగా చిలకలగూడ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు, ప్రధానంగా మురికివాడల అభివృద్ధికి ఆమె పారదర్శకంగా పనిచేశారు. 1967లో నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డి నుంచి 'రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా' తరఫున పోటీచేసి విజయం సాధించిన తన రాజకీయ కార్యాచరణతో ప్రజల నమ్మకాన్ని విశేషంగా చూరగొన్నారు. ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైన కొద్దికాలానికే తన ప్రతిభతో వాక్చాతుర్యంతో, అన్నిటికి మించి న్యాయ సమ్మతమైన ప్రజా సమస్యలను సభ ముందు వాదించి పాలకులను ఒప్పించడంలో ఆమె ప్రదర్శించిన రాజనీతిజ్ఞత అనిర్వచనీయం. ఉమ్మడి రాష్ట్ర శాసనసభలో ఈశ్వరీబాయి పాలనాపరంగా చేసిన విలువైన సూచనలను ఆ తర్వాత వచ్చిన ఎన్నో ప్రభుత్వాలు తమ విధానాలుగా అమలుచేయడాన్ని చూస్తే ప్రజలు, ప్రజాస్వామ్యం పట్ల ఆమెకు ఉన్న నిబద్ధతను అర్థంచేసుకోగలం. భవిష్యత్తులో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ విస్తృతిని పెంచాల్సిన అవసరాన్ని గుర్తించిన ఈశ్వరీబాయి ఆనాడే ప్రభుత్వానికి విలువైన సూచనలు చేశారు. పేదలకు గృహనిర్మాణ విషయంలో ప్రభుత్వాలు మున్సిపల్ కార్పొరేషన్‌ని సంప్రదించాలని ఆమె చేసిన సూచన మేరకే ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించే బాధ్యతను కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్నాయి. వ్యవసాయంతో పాటు పరిశ్రమల ఏర్పాటు ఒక సమగ్ర అభివృద్ధికి నమూనాగా భావించిన ఈశ్వరీబాయి, ఆధునిక వ్యవసాయ విధానాలకు, నూతనంగా నెలకొల్పే పరిశ్రమలకు తోడు, భవిష్యత్తులో ప్రజావసరాలకు సరిపడా విద్యుత్ వినియోగాన్ని పెంచాల్సిన అవసరముందని 4వ పంచవర్ష ప్రణాళిక చర్చల్లో భాగంగా ప్రభుత్వానికి నివేదించారు. ఆ రోజు ఆమె ప్రతిపాదించిన సుపరిపాలక జనాకర్షక పథకాలనే నేడు అనేక రాజకీయ పార్టీలు, పేదలకు ఉచిత విద్యుత్, కుటీర పరిశ్రమలకు విద్యుత్తులో రాయితీలు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అంటూ పోటీపడి తమ మ్యానిఫెస్టోలో చేర్చుతుండటం గమనార్హం. ప్రజాస్వామ్యంలో సంక్షేమానికి ఉండే ప్రాధాన్యతను ప్రభుత్వాలు గుర్తించాలి. ఈశ్వరీబాయి దృష్టిలో సంక్షేమం అంటే అది ప్రజాసంక్షేమమే. అందుకే సమాజంలో అట్టడుగు, బలహీనవర్గాలు, సన్నకారు చిన్నకారు రైతులకు చెందిన పిల్లల కోసం సంక్షేమహాస్టళ్లను, పాఠశాలలను ఏర్పాటు చేయడం రాజ్యవ్యవస్థ కనీస బాధ్యతగా ప్రభుత్వాన్ని ఆమె ఒప్పించారు. ఇవే నేడు తెలుగు రాష్ట్రాల్లో 'సాంఘిక సంక్షేమ హాస్టళ్లుగా', 'గిరిజన హాస్టళ్లుగా', 'ఎస్సీ హాస్టళ్లుగా', 'సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలుగా' వర్ధిల్లుతున్నాయి.

ఇదంతా సాంఘిక, ఆర్థిక, స్త్రీ, పురుష, అసమానతల నిర్మూలన దిశగా ఆమె వేసిన పునాది. కేవలం సామాజిక అసమానతలే కాదు, ప్రాంతాల మధ్య అసమానతలను కూడా ఆమె ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల, నిర్మాణాత్మక పాత్రను ఈశ్వరీబాయి నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలో అనేక వెనుకబడిన ప్రాంతాలను, ముఖ్యంగా చేనేత కార్మికులను సందర్శించి అక్కడి చేతివృత్తుల వారు పడుతున్న కష్టాలను కళ్ళారా చూసి ఈశ్వరీబాయి చలించి పోయారు. కరీంనగర్, సిరిసిల్ల, గద్వాల్ తదితర ప్రాంతాల్లో చేనేత వృత్తి కార్మికుల కష్టాలను, వాస్తవిక స్థితిగతులను అధ్యయనం చేసి ఒక సమగ్ర నివేదికను ప్రభుత్వానికి నివేదించారు. ఆ నివేదికపై శాసనసభలో చర్చ జరిగినప్పుడు చేనేత వృత్తుల వెనుక ఉన్న కష్టాలను ఆమె వివరించారు. వారి ఉత్పత్తులపై అమ్మకపు సుంకాన్ని రద్దుచేయాలని దానితోపాటు చేనేత ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేయడం ద్వారా ఆ పరిశ్రమ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై ఈశ్వరీబాయికి ఉన్న విషయ పరిజ్ఞానం ఎంతో స్పష్టతతో కూడుకున్నది. శాసనసభ జరిగినన్ని రోజులు అనేక ప్రజా సమస్యల మీద ఆమె అనర్గళంగా ప్రసంగించేవారు. భూసంస్కరణలపై సభలో జరిగిన చర్చల సందర్భంగా నిరుపేద దళితులకు 5 ఎకరాల భూమిని పంచి ఇవ్వాలని చాలా సందర్భాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళారు. హైదరాబాద్ లాంటి మహానగరంలో పేదవాడికో ఇల్లు అనేది అసాధ్యం. ఇళ్లులేని అభాగ్యుల అవసరాలను అర్థం చేసుకున్న ఈశ్వరీబాయి ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో, బంజరు భూముల్లో దళిత, పేద, పీడిత, ప్రజలకోసం ప్రభుత్వమే ఇళ్ల స్థలాలను ఇవ్వాలని సూచించారు. పేదలు, దళితుల పట్ల ఆమెకు ఉన్న మానవతాదృక్పథం నేడు ప్రజాజీవితంలో ఉన్న వారందరికీ ఆదర్శప్రాయం.

# జీవితపు ఎడారిలో...!

తోబుట్టువులు, అన్నదమ్ముల జీవితాలలో వెలుగులు నింపడం కోసం ఎడారి ప్రవాసానికి వచ్చే అనేక మంది చివరకు కుటుంబ జీవితాలకు, ఆప్యాయతలకు దూరమవుతున్నారు. ఈ కారణంగా మానసిక ఒత్తిళ్ళకు గురవుతూ అనారోగ్యం పాలవుతున్న ప్రవాసులు ఎందరో ఉన్నారు. అహర్నిశలు కష్టపడి పైసకు పైసా జతచేసి కుటుంబాలకు పంపితే కష్టం తెలియని కుటుంబాలు డబ్బుతో మాత్రమే తమకు పని అని, మనిషితో కాదన్నట్టుగా వ్యవహరిస్తున్నాయి. యవ్వనంలోకి అడుగుపెట్టిన తొలినాళ్ళలోనే ఎడారులకు చేరుకుని అరబ్బుల పెత్తనంపై పోరాడి గెలిచినప్పటికీ ఇంట్లో అన్నదమ్ములతో ఓడిపోయి చివరకు రిక్తహస్తాలతో, నిరాశా నిస్పృహలతో కొట్టామిట్టాడుతున్నారు. అనారోగ్యంతో మరణించిన తండ్రి, అడుగడుగున ఉన్న అప్పులు, పట్టించుకోని బంధువులు. అరకొరగా కూలీ చేసి సంపాదించే అన్నకు తోడుగా కుటుంబానికి చేయూతనిచ్చేందుకు వచ్చిన నెల్లూరు జిల్లా యువకుడు ఒకరు తన ఆప్తుల కోసం సర్వం త్యాగం చేశాడు. యజమాని కాఠిన్యాన్ని భరిస్తూ ఆకలితో గడిపాడు. అలా ఎంతో కష్టపడి సంపాదించిందంతా ఆ యువకుడు అన్నకు పంపగా, అతడు తన పిల్లల పెళ్ళిళ్లు చేశాడు, చదువులు చెప్పించాడు. తమ్ముడు పంపిన డబ్బుతో తన పేర ఆస్తులను కొను గోలు చేసిన ఆ అన్న ఇప్పుడు మొత్తం తనదేనంటున్నాడు. అన్యాయం జరిగితే న్యాయస్థానానికి వెళ్ళి కేసు వేసుకోమంటున్నాడు. ఏళ్లకు ఏళ్ళు కష్టపడి, స్వదేశానికి తిరిగి వెళ్ళిన తమ్ముడు తనకు జరిగిన మోసం గురించి బంధుమిత్రులతో చెప్పి బోరుమన్నాడు. చేసేది లేక పాత మిత్రుల సహాయంతో వీసా పొంది మళ్ళీ గల్ఫ్‌కు తిరిగి వచ్చాడు కానీ అనారోగ్యం వల్ల సక్రమంగా ఉద్యోగం చేయలేకపోతు న్నాడు. అలాగని ఆర్థిక కారణాలతో స్వదేశానికి వెళ్ళడానికీ వెనుకంజ వేస్తున్నాడు, షుగర్ వ్యాధితో కళ్ళు సరిగ్గా కనిపించకపోయినా తన పిల్లల కోసం ఏడ్చుకొంటూ పని చేస్తు న్నాడు, ఇక్కడి నుంచి అతడు పంపే డబ్బు కొరకు భార్య, పిల్లలు ప్రతి నెలా ఆతృతగా ఎదురు చూస్తుంటారు. మెదక్ జిల్లాకు చెందిన మరో యువకుడికి ఏడుగురు తమ్ముళ్ళు, చెల్లెళ్ళు. టైలరింగ్ పని చేసే తండ్రి అనారోగ్యంతో మంచం పాలవగా అప్పులు పెనుభారంగా మారాయి. కుటుంబం గడిచీ గడవక నెట్టుకొచ్చేది. దానికి తోడు పెళ్ళికి ఎదుగుతున్న చెల్లెళ్లు, తమ్ముళ్ళ చదువు ఎలాగా అనుకుంటూ అందరికంటే పెద్దవాడయిన అన్న డిగ్రీ చదువును వదిలిపెట్టి అప్పులు చేసి ఎడారి విమానమెక్కాడు. కంపెనీ వీసా అంటూ మోసపోయి అరబ్బు చేతికి చిక్కాడు. తెల్లవారు జాము నుంచి అర్ధరాత్రి వరకు సెలవు, పండుగ, పబ్బం లేకుండా యాంత్రికంగా పని చేసినా ఒక్క నయా పైసా అందలేదు, పైగా యాజమాని చేతిలో దెబ్బలు తిన్నాడు, గత్యంతరం లేని పరిస్థితులలో పారిపోయి ఎడారిలో ఆకలితో కొన్ని రోజులు నడుచుకుంటూ రోడ్డుపైకి చేరుకుంటే అక్కడ ఒక పాకిస్థానీ డ్రైవర్ అతడి పరిస్థితికి జాలిపడి ధైర్యం చేసి తన ట్రక్కులో దొంగచాటుగా దాచి వేయి కిలోమీటర్ల దూరంలోని రియాద్ నగర పొలిమేరకు తీసుకువచ్చి ఒక హోటల్ వద్ద వదిలి పెట్టాడు. ఎటు వెళ్ళాలో తెలియక ఆ హోటల్లో గిన్నెలు కడగడంతో కొత్త జీవితం ప్రారంభించాడు. అక్కడి నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆ యువకుడు అంచెలంచెలుగా ఎదిగి తోబుట్టువులు, సహోదరులు అందర్నీ ఆదుకుని ప్రయోజకుల్ని చేశాడు.

# రాజనగర్‌లో గ్రంథాలయం ప్రారంభం:ఎమ్మెల్యే సంజయ్ కుమార్



రాయికల్, ఫిబ్రవరి 24(ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలం రాజనగర్ గ్రామంలో పుస్తకాల బండి గ్రంథాలయ ఉద్యమ స్ఫూర్తితో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని జగిత్యాల శాసనసభ్యులు బుధవారం సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పుస్తక పఠనం తగ్గి సాంకేతిక పరిజ్ఞానంఠీ యువత మొగ్గు చూపుతోందని చరవాణితో ఎక్కువ సేపు యువతరం గడుపుతుందని అన్నారు. మరల పుస్తకాలలో యువతరం పూర్తి పేరు నవరత్న ఫ్రెండ్స్ అసోసియేషన్ అనేక కష్టనష్టాలకోర్చి గ్రంథాలయం ప్రారంభించడం ప్రశంసనీయమని అన్నారు.సాంకేతిక పరిజ్ఞానం ను కూడా సక్రమ మార్గంలో వాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నవరత్న ఫ్రెండ్స్ అసోసియేషన్ మరియు పుస్తకాల బండి వ్యవస్థాపకుడు సేవ్ లైబ్రరీ సేవ్ సొసైటీ ఉద్యమకారుడు వాసాల లక్ష్మీనారాయణను శాలువా కప్పి ప్రత్యేకంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి,జడ్పిటిసి అశ్విని జాదవ్, ఎం.పి.టి.సి సోమిరెడ్డి సురేందర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ బురి రాజేందర్, నవరత్న ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు బలుసు రంజిత్, భారతపు రాజు,చల్ల సతీష్,భారతపు శేఖర్, బత్తిని రాజశేఖర్, చెట్లపెల్లి రాజు,మిట్టపెల్లి శ్రీనివాస్,సుతారి గంగాధర్,మ్యాకల రాజేందర్ మరియు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో 14వ వార్షికోత్సవ కళ్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



మధిర,ఫిబ్రవరి 24, ప్రజాపాలన ప్రతినిధి : ఫిబ్రవరి 24శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం వర్తక సంఘం మధిరఈరోజు ఉదయం ఎనిమిది గంటలకి నిత్య హోమం తదుపరి 108 కలసములతో స్వామివారికి తిరుమంజనంసాయంత్రం 6 గంటలకు శేష వాహనంపై శ్రీరంగ నాదుడిగా అలంకారం చేసి స్వామివారి వాహన సేవ నిర్వహించబడినది మరియు పంచముఖ ఆంజనేయ స్వామి వద్ద నిత్య పారాయణం హనుమాన్ చాలీసా నిర్వహించబడుతున్నది

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల, ఫిబ్రవరి 24, ప్రజాపాలన:పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బాటన్ననగర్ గ్రామానికి చెందిన మాడె లక్ష్మయ్య (38) గత మూడు నెలలుగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్నాడు. ఈ క్రమంలో బుధవారం భార్య జ్యోతి పనికి వెళ్లగా ఎవరు లేని సమయంలో ఉన్న పురుగుల మందు తాగాడు. గమనించిన చుట్టుపక్కల వారు 108 కు సమాచారం అందించి వైద్యం నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా పరిస్థితి విషమించడంతో మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి భార్య పిర్యాదు మేరకు ఆళ్ళపల్లి ఎస్ఐ సంతోష్ కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం తరలించారు.

## ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న ను గెలిపించండి



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఉపాధ్యాయులను కోరారు.బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ఓట్లు అడిగి మాట్లాడుతూ పట్టభద్రుల హక్కులకు పోరాడుతానని,నిరుద్యోగుల సమస్యలపై శాసన మండలిలో గొంతెత్తుతానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బందురూప నర్సింహ,ఎడవెల్లి నర్సింహ,రాజీరు మధు,బైరు సైదులు,నల్లబోలు వెంకటేష్,మత్స్యగిరి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యా యత్నం

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యా యత్నం చేసుకున్న ఘటన మండలంలోని గురునాద్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గురునాద్ పల్లి గ్రామానికి చెందిన ఎడుమేకల కిష్టయ్య ఆర్థిక ఇబ్బందులు తాళలేక బుధవారం పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లగా కుటుంబ సభ్యులు గమనించి 108 సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే వారు 108 లో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాదుకు తరలించినట్లు వారు తెలిపారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ డైరీని ఆవిష్కరించిన కేటీఆర్



వేడిపల్లి, ఫిబ్రవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా డైరీని తెలంగాణ భవన్లో టీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహణ అధ్యక్షులు, మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, హైదరాబాద్ -రంగారెడ్డి- మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సురభి వాణి దేవి, ఉప్పల్ ప్రెస్ క్లబ్ రిపోర్టర్లు పల్ల మహేందర్ రెడ్డి, మాదిరాజు సురేష్ కుమార్, వెంకట్రామ్ రెడ్డి ,తిరుపతిరెడ్డి , నరోత్తం రెడ్డి, అమ్మిశెట్టి వెంకటా శ్రీధర్ రావు, సాగర్, రాజు, దాసరాజు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం రవి కుమార్, గరిక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ స్ఫూర్తితో 32వ వార్డులో కౌన్సిలర్ కార్యాలయం ప్రారంభం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 ప్రజాపాలన ప్రతినిధి : ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ స్ఫూర్తితో 32వ వార్డులో కౌన్సిలర్ కార్యాలయాన్ని ప్రారంభించామని వార్డు కౌన్సిలర్ మల్లేపల్లి నవీన్ కుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని శివరాంనగర్ కాలనీలో 32వ వార్డుకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగంలతో కలిసి రిబ్బన్ కట్ చేసి వార్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. వార్డు ప్రజలకు అను నిత్యం అందుబాటులో ఉండేందుకు ఈ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని వివరించారు. ఎమ్మెల్యే గ్రామ గ్రామానికి తిరిగి వారి యొక్క సమస్యలను తెలుసుకుంటూ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా నాయకుడిగా మాకు ఆదర్శం గా నిలుస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పని చేస్తున్నందుకు నాకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ మా వార్డు అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే చేపట్టే కార్యక్రమాలు లి మా ఇంటికి రండిలి, లిమీతో నేనులి, లిగులాబీ భరోసాలి వంటి వినూత్న కార్యక్రమాలతో ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి చేసే కృషి అమోఘమని ప్రశంసించారు. ప్రజల మనసును గెలుచుకునే విధంగా చేపట్టే ప్రతి కార్యక్రమం ప్రజాకర్షణగా ఉన్నాయని చెప్పారు. నియోజకవర్గానికి నిఖార్సైన ఎమ్మెల్యే లభించడం మన అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జమాలుద్దీన్, వార్డు మైనారిటీ అధ్యక్షుడు ఫకీర్ పాషా, యూత్ అధ్యక్షుడు కృష్ణ, బిసి సెల్ అధ్యక్షుడు శివన్న, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## సమిష్టిగా సమన్వయంతో పనిచేసి విజయకేతనం ఎగురవేస్తాం

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24(ప్రజాపాలన ప్రతినిధి): హైద్రాబాద్-మహబూబ్ నగర్-రంగారెడ్డి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో సమిష్టిగా సమన్వయంతో పనిచేసి విజయకేతనం ఎగురవేస్తామని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన ఓటర్ లిస్ట్ ను టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఎమ్మెల్యేకు అందజేయడం జరిగింది. అనంతరం పార్టీ సభ్యత్వ నమోదులో వేగం పెంచాలని రెండు రోజుల్లో సభ్యత్వం నమోదు పూర్తి చేసి ఆన్లైన్ చేయించాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాచరణకు సంబంధించి నియోజకవర్గంలో శనివారం రోజు సమావేశం నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సామరస్యంతో సమన్వయంగా, సమిష్టిగా ముందుకు సాగాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైద్రాబాద్ - మహబూబ్ నగర్- రంగారెడ్డి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సురభి వాణిదేవి, పార్టీ జనరల్ సెక్రెటరీ, సీనియర్ నేత రాజ్యసభ సభ్యుడు కె. కేశవరావు, రాష్ట్ర యూత్ సెక్రెటరీ శుభప్రద్ పటేల్, డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమెందర్ రెడ్డి ఎమ్మెల్సీ గెలుపుకు కృషి చేయాలి

వలిగొండ ప్రజాపాలన ప్రస్తుతం జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ప్రేమెందర్ రెడ్డి గెలుపుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని చందా మహేందర్ గుప్తా అన్నారు.బుధవారం మండలకేంద్రంలో పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు అభ్యర్థి గెలుపుకు ఓ సైనికునిలా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బందారపు లింగస్వామి,నాగేల్లి సుధాకర్,రాచకొండ కృష్ణ,మహమూద్,నీలోజు శ్రీరాములు,బచ్చు శ్రీనివాస్,రాములు,అమరెందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగా వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం...



బీరుపూర్, ఫిబ్రవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల కేంద్రంలో కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకుని దేవుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్థానిక నాయకులు అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటిసి పాత పద్మారమేష్ గ్రామ సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పరమేష్ ఆలయ అధికారి ముద్దం శ్రీనివాస్ ముప్పాల రాంచందర్ రావు కోలుముల రమణ గోనె రమణ రావు సుమన్ కేషవులు బైరవేని ఆంజనేయులు దేవస్థాన అర్చకులు సంతోష్ చార్యులు మధు సంతోష్ లాయర్ రామచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## రవిందర్ స్వచ్ఛంద సేవాసంస్థ చైర్మన్ను ఘనంగా సన్మానించిన ఇంద్రజాలికులు

గొల్లపల్లి ,పిబ్రవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి):జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని చిల్వకోడూర్ గ్రామంలో రవీందర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ సౌజన్యంతో నిర్వహించిన మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు నిర్వహించిన రవీందర్ స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ నరసాపురం రవీంద్రను, ఇంద్రజాలికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖకు చెందిన డి.ఎస్.పి వెంకటరమణ, సిఐ రామచంద్ర రావు, గొల్లపెల్లి ఎస్ఐ జీవన్, ధర్మపురి ఎస్ ఐ కిరణ్ కుమార్, తో పాటు ఎంపీపీ నక్కశంకర్, జడ్పిటిసి జలంధర్,ఏ ఎమ్ సి చైర్మన్ ముస్కు లింగారెడ్డి, గొల్ల పల్లి సింగిల్విండో చైర్మన్ రాజు సుమన్ రావు, సింగిల్విండో చైర్మన్ గందే వెంకట మాధవరావు, చిల్వకోడూర్ సర్పంచ్ పద్మ రవీందర్, గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి,సంస్థ కార్యదర్శి భోధనపు శ్రీనివాస్, కనుకుంట్ల మహిపాల్ రెడ్డి, అంకం భూమయ్య, సజ్జనపు అశోక్, సజ్జనపు జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ మూఢ నమ్మకాల పై అవగాహన సదస్సు కు హాజరైన పోలీస్ శాఖ సిబ్బంది రాజకీయ నాయకులకు ప్రజలకు తోటి మిత్రులందరికీ పేరు పేరు నా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముద్దం ప్రకాష్ ను సన్మానించిన మాల మహానాడు జిల్లా నాయకులు



జగిత్యాల, ఫిబ్రవరి 24 ప్రజాపాలన ప్రతినిధి : జగిత్యాల జిల్లా ఎసీ్స, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ముద్దం ప్రకాష్ ఎన్నికైన సందర్భంగా తెలంగాణ మాల మహానాడు జిల్లా నాయకులు ముద్దం ప్రకాష్ ను టి.పిసీసీ కార్యదర్శి బండ శంకర్ జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బండ శంకర్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు చిత్తారి ప్రభాకర్ శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎస్సీ,ఎస్టీలకు జరుగుతున్న అన్యాయలను అగ్రవర్గాల పెత్తనాన్ని ఆధిపత్యాన్ని అరికడతనని ఎస్సి,ఎస్టీల వారికోసం నిరంతరం నా శాయశక్తుల పోరాడి వారికి తగిన న్యాయం చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నర్ర రాజు నీరటి గంగాధర్ నర్ర రాజేందర్ కంటే అంజయ్య కడమండ కమలాకర్ సామెల్ వసంతరావు జాన్సన్ నరేష్ సౌదామల్ల రాజం తదితరులు పాల్గొన్నారు.

## టి.ఆర్.ఎస్ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు



బీరుపూర్, ఫిబ్రవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి) బీరుపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు సభ్యత్వం స్వీకరించారు. తెరాస పార్టీకి అధిక సంఖ్యలో సభ్యత్వలను చేపట్టాలనే లక్ష్యంతో కార్యకర్తలు గ్రామాల్లో నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఘర్షకుర్తి శిల్పరమేష్ గ్రామ అధ్యక్షుడు పుదూరి సుధాకర్ సుమన్ ధనుంజయ్ రమేష్ తదితరులు ఉన్నారు.

## అనూహ్యంగా తీసుకుంటున్న తెరాస పార్టీ సభ్యత్వాలు



సారంగాపూర్, ఫిబ్రవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో తెరాస పార్టీ సభ్యత్వాలు అనూహ్యంగా స్వీకరిస్తున్నారు. తెరాస ప్రవేశపేడుతున్న సంక్షేమ పథకాలు 2 లక్షల భీమాపథకనికి ఆకర్షితులైన ప్రజలు సభ్యత్వాలు తీసుకోవడంలో ముందుంటున్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ ప్యాక్స్ చైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి ఎంపీటీసీ ఏలేటి మమత ఏలేటి రవీందర్ రెడ్డి గ్రామ అధ్యక్షుడు బుతగడ్డ రమేష్ మరుకంటి మల్లేశం గంగరాజం గంగాధర్ ఉపేందర్ సిద్దు మానుక గంగు తదితరులు పాల్గొన్నారు.

## అగ్గి తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలి

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి వరిపైర్లకు వచ్చే అగ్గితెగులు నివారణకు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అంజలీదేవి అన్నారు.బుధవారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో అగ్గితెగులు సోకిన వరి పైరును వారు ఏరువాక కేంద్రం అధికారి నరేందర్ తో కలిసి సందర్శించి మాట్లాడుతూ వరిపైరుకు పైమందులు పిచికారీ చేసి నివారణ చర్యలు తీసుకోవడానికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు సాయి,భాగ్యలత,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# దిక్కుతోచని స్థితిలో మధిర మెయిన్ రోడ్ చిరు వ్యాపారస్తులు






మధిర, ఫిబ్రవరి 24 ప్రజాపాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో మధిర మెయిన్ రోడ్డులో తలెత్తే ట్రాఫిక్ సమస్యలతో నేపథ్యంలో అధికారులు చేపట్టబోయే చర్యలతో మధిర మెయిన్ రోడ్ చిరు వ్యాపారస్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గత 40 సంవత్సరాలుగా జీవనోపాధి నిమిత్తం మధిర మెయిన్ రోడ్డుకి ఇరువైపులా %ఎవీ% స్కూల్ %జూా% స్కూల్ (గ్రంథాలయం రోడ్డు) ప్రభుత్వ ఆస్పటల్ తాసిల్దార్ కార్యాలయం కోర్టు మరియు టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంత పరిసర ప్రాంతాల్లో చిల్లర కొట్లు అయిన టైలరింగ్ షాపులు చెప్పులు కొట్టులు ,బ్యాగులు ఎలక్ట్రికల్ షాపులు బటానీలు షిప్స్ చిల్లర కొట్టు తదితర చేతిపనులు చేసుకునే వాళ్లు డబ్బి కోట్లు ఏర్పాటు చేసుకున్న జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారస్తులు. మధిర పట్టణం నియోజకవర్గ హెడ్ కోటర్ గా మరియు నగర పంచాయితీ నుండి మున్సిపాలిటీ అయిన నేపథ్యంలో ప్రతిరోజు మధిర మరియు మధిర ప్రాంత నుండి వేల సంఖ్యలో ప్రజలు విద్య వ్యాపారం మరియు రోజువారి పని నిమిత్తం వేలల్లో ప్రజలు వస్తూ వెళ్తూ ఉంటారు వ్యాపార ప్రాంగణాలు కావటం చేత నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే మెయిన్ రోడ్ ట్రాఫిక్ సమస్యలు నెలకొన్న నేపథ్యం మున్సిపాలిటీ పాలకవర్గం మరియు అధికారులు రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిల్లర కొట్లు తొలగించాలని ఆలోచన చేస్తున్న నేపథ్యంలో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా దాదాపుగా 200 కుటుంబాలు వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారు తమ దుకాణాలు తొలగిస్తే మా కుటుంబ పరిస్థితి ఏంటి అని తీవ్ర మనస్తాపం చెందుతూ దిక్కు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు ఈ సందర్భంగా చిరు వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు మాట్లాడు తూ గత నలభై సంవత్సరాలుగా వేము ఇక్కడ వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న హఠాత్తుగా ఖాళీ చేయిస్తే మా బతుకులు రోడ్డున పడతాయి కరోనా నేపథ్యంలో చితికిపోయిన మా వ్యాపారాలు దాంతో అధికారు లు చేపట్టబోయే చర్యల వల్ల మరీ అంత నష్టపోయి 200 కుటుంబాలు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ముందుగా చిరు వ్యాపారస్తులు కొరకు శాశ్వత పరిష్కార దిశగా నూతన దుకాణ సముదాయాన్ని లను సత్తు పల్లి కొత్తగూడెం మరియు ఖమ్మం వీధి వ్యాపారుల ప్రాంగణం ఏర్పాటు చేసిన విధంగా మధిర పట్టణంలో కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని తర్వాతనే మెయిన్ రోడ్ విస్తరణ చర్య లు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## పంట పొలాలకు కెపాసిటర్ మోటార్‌లు పెట్టుకోవాలి



మధిర ప్రజా పాలన ప్రతినిధిఫిబ్రవరి 24 : తోర్లపాడుగ్రామంలో పంట పొలాలకు కెపాసిటర్ మోటార్ లకు పెట్టుకోవాలని ఏ డి ఇ జే పురుషోత్తం తెలిపారు ఈ కెపాసిటర్ వల్ల కరెంటు పొదుపు మరియు కరెంటు మోటార్లు లో వోల్టేజ్ హై ఓల్టేజ్ ని తట్టు కొనటం వల్ల మోటార్లు కాలిపోకుండా ఉంటాయని సూచించారు ఈ కార్యక్రమంలో రైతులు, రూరల్ మరియు ఆ ఊరి రైతులు వెంకట్రాంరెడ్డి , పింగళి రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ సభ్యత్వ నమోదు కోసం అడ్ హక్ కమిటీ ఏర్పాటు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 ( ప్రజాపాలన ) : వికారాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సభ్యత్వ నమోదు కోసం నూతన అడ్ హక్ కమిటీని సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని రత్నారెడ్డి గార్డెన్ లో ముద్రణ, దృశ్య ప్రదర్శన ప్రసార మాధ్యమాల ( ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ) జిల్లా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. తాత్కాలిక అడ్ హక్ కమిటీ సభ్యులుగా నవతెలంగాణ జిల్లా స్టాఫర్ రవీందర్, నినాదం జిల్లా స్టాఫర్ కొత్తపల్లి శ్రీధర్, సూర్య జిల్లా స్టాఫర్ రాఘవేందర్, మన తెలంగాణ జిల్లా స్టాఫర్ గోపాల్, టైమ్స్ టుడే జిల్లా స్టాఫర్ కోటపల్లి నర్సిములు, నమస్తే తెలంగాణ ఆర్ సి ఎన్కతల రవి, టి న్యూస్ జిల్లా స్టాఫర్ నర్సిములు, ఎన్ టివి జిల్లా స్టాఫర్ షఫీ, సాక్షి జిల్లా స్టాఫర్ మహేందర్, ఏబిఎన్ జిల్లా స్టాఫర్ సత్యం లు కొనసాగుతారు. వీరు ప్రతి మండలానికి వచ్చి మండల రిపోర్టర్ల సభ్యత్వ నమోదు కొరకు జాబితా తయారు చేస్తారు. జిల్లా ప్రెస్ క్లబ్ లో చేరాలనుకునే ప్రతి విలేఖరి రూ.200 లు సభ్యత్వ రుసుము చెల్లించి సభ్యత్వం నమోదు చేసుకోవాలి. సభ్యత్వం నమోదు చేసుకున్న ప్రతి విలేఖరికి ప్రెస్ క్లబ్ తరపున ఐడెంటిటీ కార్డు త్వరలో అందజేయబడును.

# పార్టీ సభ్యత్వంతో కార్యకర్తకు భరోసా..

## 15వ వార్డు కౌన్సిలర్ చిట్యాల అనంత్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 ప్రజాపాలన ప్రతినిధి : పార్టీ ప్రతిష్ఠకు కార్యకర్తలు పునాదిరాళ్ళని 15వ వార్డు కౌన్సిలర్ చిట్యాల అనంత్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో ఎన్నేపల్లిలో మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ అఫ్జల్ పాష ( షకీల్ ) ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ సభ్యత్వంతో కార్యకర్తకు కొండంత అండగా ఉంటుందని తెలిపారు. సాధారణ కార్యకర్త రూ.30, క్రియాశీలక కార్యకర్త 100 రూపాయల సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. సభ్యత్వ కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహించుకోవాలని వివరించారు. ప్రతి కార్యకర్త సభ్యత్వం తీసుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. అనుకోని సంఘటన ద్వారా కార్యకర్త మరణిస్తే ఆ కుటుంబానికి రెండు లక్షల బీమా సౌకర్యం లభిస్తుందని చెప్పారు. ఎన్నేపల్లి ప్రజలు సభ్యత్వం తీసుకోడానికి దండులా కదలడం విశేషమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్నే పల్లి గ్రామ ప్రజలు మహమ్మద్ రుక్మొద్దిన్, ఎస్ఎంసి చైర్మన్ పెంటల మల్లేష్ , జి. బాలరాజు, సి. జంగయ్య , మహమ్మద్ షరీఫ్ , వి.సూరి, నర్సయ్య, సి. బుచ్చయ్య, అశోక్, వి. కృష్ణ, బి బందయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్ట భద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలి




మధిర ఫిబ్రవరి 24 ప్రజా పాలన ప్రతినిధి : భారత రాజ్యాంగం అందించిన ఓటు హక్కు భారత ప్రజల స్వరమని 13వ వార్డ్ కాన్సిలర్ బిక్కి అనిత గారు అన్నారులి. మార్చి 14న జరిగే ఎన్నికల్లో పట్ట భద్రులు ఓటు హక్కును ఉపయోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు అర్జునరావు,,పమ్మి రవి,, కోటేశ్వరరావు,, జి.సునీత,, అపూర్వ,, ఎం.ముత్తయ్య పాల్గొన్నారు. 7వ వార్డు లో విస్తృతంగా సభ్యత్వ నమోదు మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి 7వ వార్డు లో కౌన్సిలర్ వేడికొండ కళ్యాణి కిరణ్ ఆధ్వర్యంలో తెరాస సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెరాస నాయకులు గుండాల నరవయ్య ,నంద్రు బాబు,పీట్ల పుల్లా రావు,నకులూరి సాంబశివరావు,మేడికొండ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |


## విజయవంతమైన టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం



కొత్తగూడెం, ఫిబ్రవరి 24, ప్రజాపాలన ప్రతినిధి :కొత్తగూడెం క్లబ్ లో టిఆర్ఎస్ పార్టీ ఖమ్మం - నల్లగొండ - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశం విజయవంతమైంది, ఈ సమావేశం గౌరవనీయులు కొత్తగూడెం ఎమ్మెల్యే శ్రీ వనమా వెంకటేశ్వరరావు గారి అధ్యక్షతన సభ విజయవంతం అయింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,మాజీ ఎంపీ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య,తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం అధ్యక్షుడు బి. వెంకట్రావు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాతా మధు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్ర రావు, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, డి సి ఎస్ ఎం వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, ఎంపీపీ లు బాదవత్ శాంతి, విజయలక్ష్మి,భూక్యా సోన మరియు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపిటిసీలు, సర్పంచులు డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ.. వ్యక్తికి తీవ్ర గాయాలు



మధిర ఫిబ్రవరి 24 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మండలం కృష్ణాపురం బ్రిడ్జి దగ్గర రెండు బైకులు ఢీకొని ఒక వ్యక్తికి కుడికాలు విరిగింది ఇతనిది కృష్ణా జిల్లా గంపలగూడెం మండలం అమ్మి రెడ్డి గూడెం గ్రామానికి చెందిన జక్కా నరసింహారావు వయసు 45 సంవత్సరాలు ఇతను స్వగ్రామం నుండి చింతకాని మండలం నాగులకొండ గ్రామంలోని తన కూతురు దగ్గరకు వెళుతుండగా కృష్ణాపురం బ్రిడ్జి దాటిన తర్వాత సిరిపురం నుంచి వస్తున్నాను బైక్ ఎదురుగా వచ్చి తగ్గడంతో ఇతనికి కుడి కాలు విరగడం జరిగింది. అక్కడ ఉన్న స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని అతనిని అంబులెన్స్ లోకి ఎక్కించుకొని ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గజ్జలకొండ శివ నాగేశ్వరరావు పైలెట్ రాజు అతనికి ప్రథమ చికిత్స అందిస్తూ అతని మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది.

## నిరూపయోగం గా లడక్ బజార్ పిహెచ్‌సి భవనం



మధిర ఫిబ్రవరి 24 ప్రజా పాలన ప్రతినిధి : మధిర మునిసిపాలిటీ పరిధి లో లడక్ బజార్ లో గత పాలక వర్గం గ్రిన్ బెల్ట్ కింద స్థలం కేటాయించి సహాయం తో 5 లక్షల రూపాయల వ్యయంతో గత పాలక వర్గం ప్రజల అవసరం నిమ్మితం 14 థ్ ఫైనాన్స్ ద్వారా పిహెచ్‌సి బిల్డింగ్ ను నిర్మించిన విషయం విదితమే. అయితే ఆ బిల్డింగ్ గత కొన్ని రోజులుగా నిరూపయోగం గా పడిఉన్నది. కనీసం కరోన సమయం లో కూడా వినియోగం లోకి తీసుకోక పోవడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేసేంది లడక్ బజార్ ప్రజలు మా ప్రజాపాలన దినపత్రిక తొ మాట్లాడుతూ సౌకర్యం నిమ్మితం నిర్మించిన ఈ %జూష్ట్రష% భవనం కొన్నాళ్లుగా కొన్ని ఆసాంఘిక కార్యక్రమలకు నిలయంగా మారిందని ప్రజల ఆరోగ్య అవసరాలకు ఇకనైనా ఉపయోగం లోకి వచ్చేలా అధికారులు దీని పై చొరవ చూపాలని కోరుతున్నారు .

## కట్ట మైసమ్మ జాతర లో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా



అశ్వారావుపేట, ఫిబ్రవరి 24, ప్రజాపాలన ప్రతినిధి :అశ్వారావుపేట మండలంలోని నారాయణపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి 10వ వార్షిక మహోత్సవం కార్యక్రమంలో తొలి రోజు పూజలో పాల్గొన్న అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జూపల్లి రమేష్, జడ్పిటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, డిసిసిబి డైరెక్టర్ నిర్మల పుల్లారావు, సర్పంచ్ కంగాల పరమేష్, చిన్నంశెట్టి వెంకటనరసింహం, చందా లక్ష్మీనరసయ్య, మందపాటి మెహన్ రెడ్డి ,భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంపాడు రైతు వేదికలో ప్రసన్న అధ్యక్షతన రైతులతో సమావేశం



మధిర ఫిబ్రవరి 24 ప్రజా పాలన ప్రతినిధి : రైతుల పంటల వివరాలు, సాగు,దిగుబడులు గురించి చర్చించిన సమావేశం. మండల ఉపాధ్యక్షుడు సామినేని సురేష్ మాట్లాడుతూ కెసిఆర్ పెట్టిన సంక్షేమ పథకాలు రైతులందరికీ అని అన్నారు. ఖమ్మంపాడు లో ఖరీఫ్, రబీ పంటల వివరాలపై చర్చ. ఈ కార్యక్రమంలో వైస్ %ఎజూజూ% సామినేనిసురేష్ రైతు కన్వీనర్ %ఎ% అప్పారావు, పీడికిటి సాంబశివరావు, పుచ్చకాయల సీతారామయ్య, బి సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విప్పా ముత్తమ్మకు నివాళులర్పించిన డిసిసిబి చైర్మన్

మధిర ఫిబ్రవరి 24 ప్రజా పాలన ప్రతినిధి: ఖమ్మం ఎం బి గార్డెన్స్ లో సిద్దినేనిగూడెం సీఈఓ విప్పా శ్రీనివాసరావు గారి తల్లి విప్పా ముత్తమ్మ గారి దశ దిన కర్మలో పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలువేసి నివాళులు అర్పించిన డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య గారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి గారు,మధిర ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు గారు,సిద్దినేనిగూడెం గూడెం సహకార సంఘ అధ్యక్షులు కటికల సీతా రామిరెడ్డి గారు,మీనవోలు సంఘ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి గారు,డీసీసీబీ మధిర మేనేజర్ మధులిక గారు,మీనవోలు మేనేజర్ వీరభద్రం గారు తదితరులు పాల్గొన్నారు



# మళ్లీ కలవరపెడుతున్న కరోనా..!




ముంబై, ఫిబ్రవరి 24, ప్రజాపాలన ప్రతినిధి :దేశంలో కరోనా మరోసారి డేంజర్ బెల్స్ మోగిస్తోంది. కరోనా సోకిన వారు కోలుకుంటుండడం, వైరస్ విస్తరణ తగ్గడం, వ్యాక్సిన్ పంపిణీ వేగవంతమవడంతో ఇక కరోనా మహమ్మారి భయం తొలగి పోయిందని భావిస్తున్న వారు ఉలిక్కి పడే అంశాలు మంగళవారం వెలుగులోకి వచ్చాయి. కొన్ని రాష్ట్రాల్లో కరోనా నియంత్రణలోకి వచ్చినా.. కీలక రాష్ట్రాలలో కరోనా మళ్ళీ విజృంభిస్తోంది. ముఖ్యంగా మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలలో కరోనా కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. దాంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. చాలా రోజుల తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం కరోనా పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. పీఎంఓలో నిర్వహించిన ఈ సమీక్ష సమావేశానికి ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ హాజరయ్యారు. తాజా పరిస్థితిపై ప్రధానికి నివేదిక సమర్పించారు. దేశంలో కరోనా వైరస్ విస్తరణపై తాజా పరిస్థితిని మోదీకి అధికారులు వివరించారు. కొత్త రకం కరోనా వ్యాప్తిపై చర్చించారు. వ్యాక్సిన్ పంపిణీని వేగవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మోదీ చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది. ప్రైవేటు సంస్థల ద్వారా వ్యాక్సిన్ పంపిణీ చేస్తే మరింత వేగంగా దేశ ప్రజలకు వ్యాక్సిన్ అందుతుందన్న సూచనలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. రెండు నెలల వ్యవధిలో 50 కోట్ల మంది ప్రజలకు వ్యాక్సిన్ అందేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశాలిచ్చినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.కేరళ, మహారాష్ట్రల్లో రోజువారీ కేసులు రికార్డు స్థాయిలో నమోదవుతున్న విషయం ప్రస్తుతం ఆందోళన రేపుతోంది. దేశంలో మొత్తం నమోదైన రోజువారీ కేసుల్లో దాదాపు 75 శాతం ఈ రెండు రాష్ట్రాల్లోనే ఉంటున్నాయి. జనవరిలో తగ్గుముఖం పట్టిన కరోనా ఫిబ్రవరి తొలి వారం నుంచి మళ్ళీ పెరుగుతూ వస్తోంది. దాంతో రోజూ వారీ కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది. దాంతో ఈ రెండు రాష్ట్రాల్లో యాక్టివ్ కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య యాభై వేల మార్కును దాటింది. ఈ రెండు రాష్ట్రాలతోపాటు పంజాబ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోనూ కేసుల సంఖ్య పెరుగుతుండటంతో ఆయా రాష్ట్రాలు అలర్టయ్యాయి. కాగా దేశ వ్యాప్తంగా కోటి 17 లక్షల 54 వేల 788 డోసుల కరోనా వ్యాక్సిన్ పంపిణీ జరిగిందని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. తొలి డోసు కోటి 4 లక్షల 93 వేల 205 మందికి ఇవ్వగా.. 12 లక్షల 61 వేల 583 మందికి రెండో డోసు వ్యాక్సిన్ పంపిణీ జరిగింది. 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 75 శాతానికిపైగా హెల్త్ వర్కర్లకు వ్యాక్సిన్ చేరింది. తొమ్మిది రాష్ట్రాల్లో 60 శాతం ఫ్రంట్ లైన్ ఫైటర్స్‌కు వ్యాక్సిన్ ఇచ్చారు. అయితే వ్యాక్సిన్ పంపిణీని ప్రైవేటు సంస్థల ద్వారా చేస్తే మరింత వేగంగా వ్యాక్సిన్ ప్రజలకు చేరుతుందన్న సూచనలు ప్రస్తుతం కేంద్రం ముందుకు వస్తున్నాయి. ఈ విషయంపై మంగళవారం ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కరోనా సమీక్షలో చర్చించినట్లు తెలుస్తోంది. వేగంగా వ్యాక్సిన్ పంపిణీ జరగాలంటే తీసుకోవాల్సిన చర్యలపై మోదీ సమాలోచనలు జరిపి, కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తాజాగా కేంద్రం విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో కరోనా యాక్టివ్ కేసుల సంఖ్య లక్షన్నర కంటే తక్కువగా వుంది. కానీ కేరళలో 55 వేలు, మహారాష్ట్రలో 54 వేలు వుండడం ఆందోళన కలిగించే విషయం. కేరళలో అక్కడి ప్రభుత్వం కరోనాను సమర్ధవంతంగా నియంత్రిస్తోందంటూ తొలి రోజుల్లో కథనాలు వచ్చినా.. ఆ కథనాల్లోని డొల్లతనం ఇపుడు బహిర్గతమవుతోంది. మరోవైపు జనసాంద్రత అధికంగా వుంటే ముంబై మహానగరంలో ఇటీవల లోకల్ రైళ్ళను ప్రారంభించడం కరోనా కేసుల పెరుగుదలకు కారణమైందని తెలుస్తోంది. మళ్ళీ విజృంభిస్తున్న కేరళ, మహారాష్ట్ర, పంజాబ్‌లలో పరిస్థితులను సమీక్షించేందుకు కేంద్ర బృందాలను పంపించాలని ప్రధాన మంత్రి ఆదేశించారు. మహారాష్ట్రలో మరోసారి కొన్ని ప్రాంతాల్లో వారం రోజుల పాటు లాక్ డౌన్ విధించిన అంశాన్ని ప్రధాన మంత్రి సమీక్షించారు. ఆయా ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కేంద్ర ఆరోగ్య శాఖకు మోదీ ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర, కేరళ ప్రభుత్వాలతో సమిష్టిగా పని చేసి కరోనానను నియంత్రించాలని, వ్యాక్సిన్ పంపిణీని వేగవంతం చేయాలని మోదీ సూచించినట్లు సమాచారం. దేశంలో కరోనా ప్రభావం మొదలై పదకొండు నెలలు కావస్తోంది. సెప్టెంబర్, 2020లో దేశంలో కరోనా కేసుల సంఖ్య గరిష్ట స్థాయికి చేరింది. ఆ తర్వాత నవంబర్ నుంచి దేశంలో కరోనా తగ్గుముఖం పట్టడంతో మెల్లిగా సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. వాణిజ్య సముదాయాలు ప్రారంభమయ్యాయి. రవాణా వ్యవస్థ సాధారణ స్థాయికి చేరుకుంటోంది. సినిమా థియేటర్లు ఓపెనయ్యాయి. కొన్ని షరతులకు లోబడి విద్యాసంస్థలు ప్రారంభమయ్యాయి. వ్యాక్సిన్ పంపిణీ జనవరి 16న ప్రారంభం కావడంతో ప్రజల్లో కరోనాపై భయాందోళన కనిష్ట స్థాయికి చేరుకుంటోంది. ఈ నేపథ్యంలోనే మరోసారి కరోనా వైరస్ విజృంభిస్తోందన్న వార్తలు ప్రజల్లో మరోసారి టెన్షన్ పెంచుతున్నాయి. కరోనా ప్రభావం పూర్తిగా తొలగి పోయే దాకా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించినట్లుగా మాస్కులను ధరించడం, సామాజిక దూరాన్ని పాటించడం, శానిటైజర్లను వాడడం వంటి పక్కన పెట్టొద్దని వైద్య వర్గాలు సూచిస్తున్నాయి. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా మరోసారి కరోనా ప్రబలడం ఖాయమని వారంటున్నారు. దానికి తోడు కరోనా వైరస్ కొన్ని వేల పరిణామాలను దాటిందని తాజాగా పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. సీసీఎంబీ పరిశోధన ప్రకారం కరోనా వైరస్ కొన్ని వేల రూపాంతరాలకు గురైందని.. ఏ వెరైటీ ఎంత తీవ్రంగా మానవ శరీరంపై ప్రభావం చూపుతుందన్నది అంచనా వేయడం ఇప్పటికిప్పుడు కష్టమని తేలింది. ఈ నేపథ్యంలో అప్రమత్తత ఒక్కటే సరైన మార్గమని వైద్య వర్గాలు సూచిస్తున్నాయి.

## భారీగా పెరిగిన ఎడ్యుకేషన్ లోన్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రజాపాలన ప్రతినిధి :కిందటేడాది ఎడ్యుకేషన్? లోన్స్? రికార్డు లెవెల్?లో పెరిగాయి. ఇండియాలోనే కాకుండా గ్లోబల్?గానూ స్కూళ్లు?, కాలేజీలు కరోనా కారణంగా మూసి వేసినప్పటికీ ఎడ్యుకేషన్? లోన్స్?కి డిమాండ్? పెరగడం విశేషం. కరోనా వల్ల స్కూళ్లు, కాలేజీలన్నీ ఆన్?లైన్? క్లాస్?లకే పరిమితమయ్యాయి. బ్యాంకులు, నాన్??బ్యాంకింగ్? లెండర్లు కలిపి 2020 సెప్టెంబర్?దాకా ఏడాది కాలంలో ఇండియాలో మొత్తం రూ. 11 వేల కోట్లను ఎడ్యుకేషన్? లోన్స్?గా ఇచ్చాయి. క్రిఫ్? హైమార్క్? క్రెడిట్? బ్యూరో ఈ డేటాను వెల్లడించింది. ఇందులో ఎక్కువ మొత్తం కరోనా టైము(మార్చి? అక్టోబర్? 2020) లోనే డిస్?బర్స్? అయ్యాయని పేర్కొంది. ఈ టైములో 3 లక్షల మంది కొత్తగా ఎడ్యుకేషన్? లోన్స్? తీసుకున్నట్లు తెలిపింది. అక్టోబర్? 2020 దాకా చూస్తే ఇండియాలో ఇప్పటిదాకా ఇచ్చిన మొత్తం ఎడ్యుకేషన్? లోన్స్? రూ. లక్ష కోట్లకు చేరాయి. ఇది కూడా రికార్డే. అదనపు అర్హతలను తెచ్చుకోవడం, కొత్త స్కిల్స్? నేర్చుకోవడం పెరిగిందని, ఇందుకు కరోనా క్రైసిసే కారణమని లెండర్లు, ఎక్స్?పర్ట్స్? చెబుతున్నారు. ఏదైనా ఎగ్జిక్యూటివ్? ఎడ్యుకేషన్? ప్రోగ్రామ్?లో చేరడమో లేదా షార్ట్? టర్మ్? అప్?స్కిల్లింగ్? కోర్సులలో చేరడమో ఎక్కువైందని పేర్కొంటున్నారు. జాబ్? పోయే అవకాశం ఉండటంతో భయం ఎక్కువైందని, వర్క్?ప్లేస్?లో చోటు చేసుకున్న మార్పులూ కొంత ఆందోళన కలిగించాయని ఎక్స్?పర్ట్స్? వివరిస్తున్నారు. దీంతోపాటు ఇంక్రిమెంట్లు, ప్రమోషన్స్? లేకపోవడం కూడా కొత్త కోర్సులలో చేరడానికి కారణమైందని అంటున్నారు. కెరీర్?లో ముందుకెళ్లాలనే కోరికతో తమను తాము అప్?గ్రేడ్? చేసుకోవాలనుకునే ప్రొఫెషనల్స్? పెరగడంతో టాప్? మేనేజ్?మెంట్? ఇన్?స్టిట్యూట్స్?లో అడ్మిషన్స్? బాగా ఎక్కువయ్యాయి. కిందటేడాది రూ. 50 లక్షలు ఆపైన ఎడ్యుకేషన్? లోన్స్? తీసుకోవడం తగ్గింది. కానీ, డొమెస్టిక్? కోర్సులు, అప్?స్కిల్లింగ్? ప్రోగ్రామ్స్? కోసం లోన్స్? తీసుకోవడం పెరిగింది. దీంతో మొత్తం మీద చూస్తే ఎడ్యుకేషన్? లోన్స్? డిమాండ్? పెరిగిందని ఎడ్యువాంజ్? ఫైనాన్సింగ్? సీఈఓ వరుణ్? చోప్రా తెలిపారు. డొమెస్టిక్? ప్రోగ్రామ్స్? కోసం తీసుకునే ఎడ్యుకేషన్? లోన్స్? రూ. 5 లక్షల నుంచి రూ. 20 లక్షల మధ్యలో ఉంటాయి. భవిష్యత్?లో కూడా ఈ చిన్న టికెట్? లోన్స్? పెరిగే అవకాశాలున్నాయని భావిస్తున్నట్లు చోప్రా పేర్కొన్నారు. ఇచ్చే అప్పుకు కోలేటరల్? అడగడం మీద కంటే ? భవిష్యత్?లో బారోవర సంపాదన ఎలా పెరుగుతుందనే దాని మీదే లెండర్ల దృష్టి పెడతారని అభిప్రాయపడ్డారు. డొమెస్టిక్?గా స్కిల్స్? పెంచుకోవాలనుకునే వారి సంఖ్యతోపాటు, ఓవర్?సీస్? కోర్సులు చేయాలనుకుంటున్న వారి సంఖ్య ఈ ఏడాది 35 శాతం పెరిగిందని అవాన్స్? ఫైనాన్షియల్? సర్వీసెస్? సీఈఓ అమిత్? గెయిండా అన్నారు.

## టీటీడీపీ పోటీకి... లెక్కేంటీ..?

హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రజాపాలన ప్రతినిధి :తెలంగాణ తెలుగుదేశం పార్టీ నామమాత్రంగానే ఉంది. గతంలో మాదిరిగా ఏ జిల్లాలోనూ పెద్దగా ప్రభావం చూపే అవకాశం లేదు. మొన్నటి వరకూ మహబూబ్ నగర్, ఖమ్మం, హైదరాబాద్ నగరంలో టీడీపీ ప్రభావం చూపుతుందనుకునే వారు. కానీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క స్థానంలోనూ టీడీపీ గెలవలేదు. కనీసం డిపాజిట్లు కూడా రాలేదు. దీంతో తెలంగాణలో టీడీపీ పట్ల ప్రజల్లో విశ్వాసం లేదన్నది అందరికీ తెలిసిన విషయమే. అయితే ఈ పరిస్థితుల్లో తెలంగాణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ పోటీకి దిగడానికి కారణమేంటన్న ప్రశ్న పార్టీలో చర్చ జరుగుతుంది.తెలంగాణాలో టీడీపీకి పెద్దగా అవకాశాలు లేవు. చంద్రబాబు సయితం తెలంగాణ టీడీపీ?ని పెద్దగా పట్టించుకోవడం లేదు. ఆయనకు ఆంధ్రలోని టీడీపీని రక్షించుకోవడానికే సమయం సరిపోవడం లేదు. తెలంగాణలో కొందరు నేతలు విభేదిస్తున్నా తనకు నమ్మకమైన నేతగా ఉన్న ఎల్.రమణను తిరిగి రెండోసారి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. అయితే కొంతకాలం క్రితం హుజూర్ నగర్ ఉప ఎన్నికలో టీడీపీ పోటీ చేసినా ధరావత్తు దక్కించుకోలేకపోయింది. పార్లమెంటు ఎన్నికలకు, నాగార్జున సాగర్ ఉప ఎన్నికకుకు టీడీపీ దూరంగా ఉంది.తెలంగాణలో ఇప్పటికే అనేకమంది నేతలు టీడీపీని వదలివెళ్లిపోయారు. ఉన్న కొద్ది మంది నేతలు పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు. వీటన్నింటికి నిధుల సమస్య అని చెబుతున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో కూడా కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయనే చెప్పాలి. అలాంటిది ఒక్కసారిగా ఎల్.రమణ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీకి దిగుతానని నిర్ణయం ఆసక్తికరంగా మారింది. చంద్రబాబు ఎల్.రమణకు ఓకే చెప్పడంతోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారట.అయితే ఈ పరిస్థితుల్లో ఎల్.రమణ హైదరాబాద్, మహబూబ్ నగర్, రంగారెడ్డి పట్టభద్రుల స్థానానికి పోటీ చేయడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఈ మూడు జిల్లాల్లో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకే రమణ పోటీ చేస్తున్నారని కొందరు చెబుతున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి పోటీ చేసి ఓటమి పాలయితే పార్టీ పరువేంకాను అని ప్రశ్నించే వారు లేకపోలేదు. ఎల్ రమణ వ్యతిరేక వర్గమయితే ఎన్నికల నిధుల కోసమే ఎల్.రమణ బరిలోకి దిగారని కూడా అంటున్నారు. మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్యగా పనిచేసిన ఎల్.రమణకు ఈ పోటీ అవసరమా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. మరొకరి అవకాశమిచ్చినా బాగుండేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## తాండూరులో గులాబీ పోరు

రంగారెడ్డి, ఫిబ్రవరి 24,ప్రజాపాలన ప్రతినిధి :ఇద్దరు ప్రజాప్రతినిధుల మధ్య ఆధిపత్య పోరు అధికారులకు చుక్కలు చూపిస్తుంది. ఉన్నతాధికారిగా వచ్చే వారంతా మూడు నెలలు తిరగకుండానే మరో ఆఫీసు దారి చూసుకుంటున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపాలిటీ పేరు చెబితేనే అధికారులు, ఉద్యోగులు బెంబేలెత్తుతున్నారు. జిల్లా మొత్తం టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులే ప్రాతినిధ్యం వహిస్తున్నా?తాండూరు మున్సిపాలిటీ కమిషనర్ కుర్చీ అంటే హడలిపోతున్నారు. తాండూరు మున్సిపల్ కమిషనర్‌గా రావడానికి అధికారులు ఎవరు ఆసక్తి చూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంవత్సరంలో దాదాపు ఆరుగురు కమిషనర్లు మారారంటే ఇక్కడ పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అతి తక్కువ కాలానికే ఆరుగురు కమిషనర్ మార్పు వెనకాల రాజకీయ ఒత్తిళు ఉన్నట్లు బహిరంగంగానే చర్చ జరుగుతోంది. వర్గపోరు రాజకీయాల వల్ల తాండూరు మున్సిపాలిటీ కమిషనర్‌గా రావడానికి ఉన్నతాధికారులు వెనకడుగు వేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఏడాది కాలంలో తాండూరు మున్సిపాలిటీకి ఆరుగురు కమిషనర్లు మారడం పట్టణంలో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ కమిషనర్‌గా ఇక్కడకు వచ్చిన వారికి ముందు నుయ్యి.. వెనక గొయ్యి అన్న చందంగా ఉందట పరిస్థితి. గత ఏడాది కాలంలో ఇక్కడ మున్సిపల్ కమిషనర్లు ఒకరు ఉన్నత చదువుల పేరుతో.. మరొకరు ఆరోగ్య కారణాలతో లాంగ్‌లీవ్ పెట్టి మరీ వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిళ్ల కారణంగానే వచ్చిన వారంతా మూడునెలలు తిరక్కుండానే వెళ్లిపోతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన మున్సిపల్ సమావేశంలో అభివృద్ధి విషయమై అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య తీవ్రస్థాయిలో గొడవ జరిగింది. కమిషనర్ ఒక వర్గానికి మాత్రమే మద్దతు తెలుపుతున్నారన్న ఆరోపణలతో ప్రవీణ్ కుమార్ రెడ్డిని బాధ్యతల నుంచి తప్పించారు. అధికార టీఆర్ఎస్ పార్టీలోనే ఇరు వర్గాల మధ్య ఆధిపత్య పోరు సాగుతుంది. దీనివల్ల తాండూరు మున్సిపల్ పాలన గాడి తప్పుతోంది స్థానికంగా పలువురు చర్చించుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి వర్గీయులు మున్సిపాలిటీలో ఉన్నారు. ఒకరు కాదంటే మరొకరు అవునంటుండటంతో సమస్య తలెత్తుతుంది.

## కొత్త రూపు సంతరించుకున్న భద్రకాళి



వరంగల్, ఫిబ్రవరి 24, ప్రజాపాలన ప్రతినిధి :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భద్రకాళి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆలయంలో ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు పలు అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు వేసింది. ఆలయానికి ప్రతి శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటున్నది. నవరాత్రులతోపాటు మిగిలిన ఉత్సవాల సందర్భంలోనూ పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. ఉత్సవాల సమయంలో ఇప్పటివరకు వాహన సేవలను గుడిలోనే నిర్వహిస్తున్నారు. ఎక్కువ మంది భక్తులకు ఉత్సవాలను వీక్షించే అవకాశం లేకుండాపోతున్నది. ఈ పరిస్థితిని నివారించి, వీలైనంత ఎక్కువ మంది ఉత్సవాలను వీక్షించేలా దేవాదాయ శాఖ ప్రణాళిక రూపొందించింది. ఇందుకోసం ప్రధాన ఆలయం చుట్టూ మాడవీధులు నిర్మించాలని నిర్ణయించింది. దీంతో వాహన సేవలు ఇకనుంచి ఆలయ ఆవరణలో నిర్వహించే వీలు కలుగుతుంది. ఎక్కువ మంది భక్తులు సేవలను వీక్షించే అవకాశం ఉంటుంది. ఆలయ ప్రధాన ద్వారం వద్ద గోపురం నిర్మించడంతోపాటు తెప్పోత్సవానికి అనుగుణంగా కొలనును నిర్మించాలని ప్రణాళిక రూపొందించారు. మాడవీధులు, గోపురం, తెప్పోత్సవానికి కొలనుతో భద్రకాళీ ఆలయం కొత్తరూపును సంతరించుకోనుంది. ఈ మేరకు చేపట్టే అభివృద్ధి పనుల కోసం రూ. 5కోట్లు అవుతాయని అంచనా వేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకమండలి తొలిదశలో రూ. 3 కోట్లు కేటాయిస్తూ ఇటీవలే తీర్మానించింది. ఆలయ అభివృద్ధి ప్లాన్, డిజైన్‌ను నిట్ ఆధ్వర్యంలో రూపొందిస్తున్నారు. తుదిరూపు రాగానే ఆలయ అభివృద్ధి పనులు మొదలుకానున్నాయి. వచ్చే నవరాత్రి ఉత్సవాల వరకు భద్రకాళి గుడికి కొత్త రూపు రానుంది. వరంగల్ నగరంలోని భద్రకాళీ ఆలయం దేశంలోనే ప్రాచీన ఆలయాల్లో ఒకటిగా ప్రసిద్ధిగాంచింది. తెలంగాణలోని దుర్గామాత ఆలయాల్లో ఇది ప్రముఖమైనదిగా గుర్తింపు పొందింది. చాళుక్యులు, కాకతీయుల హయాంలో భద్రకాళీ ఆలయం భద్రగిరిగా ఉండి, అమ్మవారు కాళీమాతగా పూజలందుకున్నది. 625 సంవత్సరంలో వేంగి చాళుక్యులపై విజయం సాధించిన పశ్చిమ చాళుక్య రాజు రెండో పులకేశి ఈ ఆలయాన్ని నిర్మించి, పూజులు మొదలుపెట్టినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. శక్తిని పూజించే కాకతీయులు భద్రకాళీ భక్తులుగా ఉన్నారు. కాకతీయులు ముఖ్యమైన కార్యక్రమాలు మొదలుపెట్టే ముందు భద్రకాళీ ఆలయంలో పూజలు చేసేవారని శాసనాలు పేర్కొంటున్నాయి. గణపతిదేవుడి హయాంలో హరి అనే మంత్రి ఆలయం పక్కన భద్రకాళీ చెరువును తవ్వించాడు. ఇక్కడి ఆలయంలోని అమ్మవారి విగ్రహం ఎనిమిది చేతులతో ఏకశిలపై ఉంటుంది. దేశంలోనే కూర్చుని ఉన్న అతిపెద్ద భద్రకాళీ విగ్రహం ఇక్కడే ఉన్నది. తెలంగాణ ప్రభుత్వం తరుఫున సీఎం కేసీఆర్ భద్రకాళీ అమ్మవారికి 11.70 కిలోలతో బంగారు కిరీటం, జటామకుటాలు, కర్ణాభరణాలను సమర్పించారు. ఇప్పుడు ఆలయ అభివృద్ధికి మరో ముందడుగు పడింది.



## సర్కారు పాటలో మహేష్ మాస్ బీట్!

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం 'సర్కారు వారి పాట'తో అలరించేందుకు రెడీ అవుతున్నాడు. పరశురామ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో కీర్తిసురేష్ ఫస్ట్ టైం మహేష్‌తో రొమాన్స్ చేయబోతుంది. గతేడాది సరిలేరు నీకెవ్వరూ సినిమాతో బాక్సాఫీస్ హిట్టు కొట్టిన మహేష్.. కొన్నేళ్లుగా అంటే శ్రీమంతుడు నుండి వరుస బ్లాక్ బస్టర్ హిట్లు కొడుతున్నాడు. వరుసగా భరత్ అనే నేను మహర్షి సరిలేరు నీకెవ్వరూ ఇలా తన ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం మహేష్ చేస్తున్న 'సర్కారు వారి పాట' సినిమా పై అభి మానులలో ఇప్పటికే అంచనాలు భారీస్థా యికి చేరుకున్నాయి. టైటిల్ దగ్గర నుండి మోషన్ పోస్టర్ వరకు అన్ని ఈ సినిమా పై మ రింత హైప్ క్రియేట్ చేస్తూనే ఉన్నాయి. అయితే పరశురామ్ ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న ఈ సర్కారు మూ వీ.. మహేష్ అభిమానులకు పక్కా ట్రీట్ ఇవ్వనుందని నమ్మకంగా ఉంది చిత్ర బృందం. ఇదిలా ఉండగా దూకుడు ఆగడు సినిమాల తర్వాత తమన్ మరోసారి మహేష్ సినిమాకు సంగీతం అందిస్తున్నా డు. వరుస బ్లాక్ బస్టర్ హిట్లలో ఉన్న హీరో మ్యూజిక్ డైరెక్టర్ ఇద్దరి నుండి ఈసారి ఎలాంటి ఆల్బమ్ రానుందో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్. అయితే ఈ సినిమాలో ఓ మాస్ సాంగ్ ఉండబోతుందని ఆల్రెడీ




సాంగ్ కంపోసింగ్ కూడా అయిపోయిందని టాక్. ఇంతలో కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ పేరు తెరమీదకు వచ్చింది. సరిలేరు నీకెవ్వరూ సినిమాలో మైండ్ బ్లాక్ అనే సాంగ్ తో ఊపేసిన శేఖర్.. ఈసారి కూడా సర్కారులో ఓ మాస్ సాంగ్ చేయనున్నట్లు సమాచా రం. ఇదివరకే శేఖర్ మాస్టర్ ఓ సాంగ్ చేస్తాడనే వార్తలు వచ్చా యి. ఇప్పుడు ఈ వార్త పుకార్లకు బలాన్ని అందిస్తుందని చెప్పాలి.

## 'చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్'గా మారిన నాగ్.. మరింత యవ్వనంగా!

అక్కినేని నాగార్జున రోజురోజుకి మరింత యవ్వనంగా తయారవుతున్నాడు. ఎల్లప్పుడూ ఉత్సాహంగా కనిపించే నాగ్.. ఆరుపదుల వయసు మీదపడినా నిరంతరం వ్యాయామం వర్కౌట్స్ చేస్తూ సినిమాలకు అనుగుణంగా తనను మలుచుకుంటున్నాడు. నాగ్ ఎప్పటికప్పుడు కొత్తదనం కోసం ఆరాటపడే హీరోలలో ఒకరు. తెలుగు చిత్రపరిశ్రమలో ఉన్నటువంటి సీనియర్ హీరోలలో మోస్ట్ హ్యాండ్సమ్ హీరో నాగ్ అని చెప్పాల్సిందే. అయితే త్వరలో నాగ్ భారీ యాక్షన్ సినిమాతో అలరించేందుకు సిద్ధంగా ఉన్నాడు. పిఎస్వి గరుడవేగ మూవీతో స్టైలిష్ మేకర్ అనిపించుకున్న డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు. గరుడవేగతో ఒక సారిగా తనలోని మరో యాంగిల్



బయటికి తీసాడు సక్సెస్ అయ్యాడు. ఎన్నడూ లేనివిధంగా ఆ సినిమాలో హీరో రాజశేఖర్ ను కొత్తగా చూపించాడు. ఇప్పుడు ప్రవీణ్ సినిమాలో పరిగెత్తడానికి నాగ్ వంతు వచ్చింది. నాగార్జునను ఈ సినిమాలో చాలా స్టైలిష్ గా చూపెందుకు స్క్రిప్ట్ కూడా రెడీ చేసాడట ప్రవీణ్. ప్రస్తుతం వీరిద్దరి కాంబినేషన్ మూవీ పై ఇండస్ట్రీలో పలువార్తలు హల్చల్ చేస్తున్నాయి. ఇటీవలే షూట్ ప్రారంభించి నాగ్ ప్రవీణ్ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లారు. ఇప్పటికే నాగార్జునతో హై వోల్టేజ్ యాక్షన్ ఎపిసోడ్స్ ప్లాన్ చేసాడట ప్రవీణ్. అలాగే యాక్షన్ సీక్వెన్స్ ఈ సినిమాలో హైలైట్ కాబోతుందట. ప్రస్తుతం హైదరాబాద్ లో ఫస్ట్ షెడ్యూల్ షూట్ జరుపుకుంటుంది. ఈ సినిమాలో నాగ్ 45ఏళ్ళ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడు. ప్రస్తుతం ఆ పాత్రకోసం నాగ్ చాలా మేకోవర్ అయినట్లు సమాచారం. ఈ ఫస్ట్ యాక్షన్ షెడ్యూల్ తర్వాత.. ప్రవీణ్ నాగ్ ఇంటరెస్టింగ్ ఎపిసోడ్ షూట్ చేయడానికి గోవాకు వెళతారని తెలుస్తుంది. ఇప్పటికే నాగ్ వైల్డ్ డాగ్ మూవీ కంప్లీట్ చేసాడు. చూడాలి మరి నాగ్ ప్రవీణ్ ఎలాంటి మ్యాజిక్ చేయనున్నారో!

## పవర్ స్టార్ మూవీ నుండి మరో క్రేజీ అప్డేట్..!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రీఎంట్రీ కోసం అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ఎప్పుడెప్పుడు ఏప్రిల్ 9 డేట్ వస్తుందా.. అభిమాన హీరో సినిమా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ కాసుకొని కూర్చున్నారు. పవర్ స్టార్ మూడేళ్ల విరామం తర్వాత వకీల్ సాబ్ సినిమాతో రీఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే టీజర్ తో ఫుల్ కిక్ ఇచ్చాడు పవన్. ఇదిలా ఉండగా ప్రస్తుతం పవన్ క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ దర్శకత్వంలో పీరియడిక్ సినిమా చేస్తున్నాడు. చారిత్రాత్మక నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. అయితే పవన్ కళ్యాణ్ సినిమా నుండి ఎలాంటి కొత్త న్యూస్ తెలిసినా అది అభిమానులకు పండగే అవుతోంది. తాజాగా క్రిష్ – పవన్ కాంబో సినిమా పై ఓ వార్త హల్చల్ చేస్తోంది. ఈ సినిమాలో ఓ సాంగ్ షూట్ చేసేశారట మేకర్స్. ఈ విషయాన్నీ ఇంతకాలం బయటికి రాకుండా గుట్టుగా ఉంచారు కానీ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇంట్రడక్షన్ సాంగ్ చాలా కిక్ ఇస్తుందని చెప్పడంతో సందడి మొదలైంది.

దాదాపు రెండు వందల మందితో సూపర్ సాంగ్ ఒకటి షూట్ చేశారట. అదికూడా లాక్ డౌన్ ముందే షూట్ చేసి పెట్టేయడం గమనార్హం. ప్రస్తుతం గణేష్ మాస్టర్ కారణంగా పవన్ ఫ్యాన్స్ కు తీపికబురు అందిందని చెప్పాలి. కానీ ఇలా ముందే బయటపెట్టడంతో భారీ హైప్ క్రియేట్ అవ్వడమే గాక ఆ హైప్



సినిమాకు కూడా హెల్ప్ అవుతుందని మేకర్స్ సైలెంట్ అయినట్లు ఇండస్ట్రీ టాక్. మొత్తానికి ఈ సినిమాలో ఓ సాలిడ్ సాంగ్ ఉంది అనే విషయం పై అభిమానులకు క్లారిటీ వచ్చేసింది. ఇదిలా ఉండగా పవన్ ప్రస్తుతం ఈ సినిమానే కాకుండా అయ్యప్పనుమ్ కోషియం రీమేక్ లో కూడా నటిస్తున్నాడు.

## మరువలేని సంతకం.. తిరిగిరాని జ్ఞాపకం!

ఆమె అందానికి యువతరం దాసోహమైంది.. ఆమె అభినయానికి ప్రేక్షక లోకం నీరాజనం అర్పించింది.. ఆమె కోసం హీరోలు ఎదురు చూశారు.. ఆమె కోసం దర్శక నిర్మాతలు సినిమాలు వాయిదాలు వేసుకున్నారు.. ముందు దక్షిణాదిన.. తర్వాత ఉత్తరాదిన.. మొత్తంగా ఇండియన్ సెల్యులాయిడ్ పైనే తిరుగులేని చెరిగిపోని సంతకం చేసింది. ఆమే.. దివి నుంచి భువికి దిగివచ్చిన అతిలోక సుందరి శ్రీదేవి. తన సినిమా పాత్రలతో ప్రేక్షకులను ఎంతగానో అలరించిన శ్రీదేవి.. నిజ జీవిత పాత్రను మాత్రం అర్ధంతరంగా ముగించి వెళ్లిపోయారు. నేడు ఆమె వర్ధంతి సందర్భంగా శ్రీదేవి జీవిత విశేషాలను ఓసారి గుర్తు చేసుకుందాం. తన అందంతో.. అభినయంతో ఎన్నో ఆబాలగోపాలాన్ని అలరించిన శ్రీదేవి.. తమిళనాడులో జన్మించారు. 1963 ఆగస్టు 13న శివకాశి ప్రాంతంలో పుట్టారు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్టుగా చిన్నతనంలోనే సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు. శ్రీదేవికి నాలుగేళ్ల వయసులో నే సినీ పరిశ్రమకు పరిచయం అయ్యారు. 'కందన్ కరుణయ్' అనే తమిళ సినిమాలో ఆమె బాలనటిగా నటించారు. ఆ తర్వాత.. పదేళ్లకే సినిమా ఛాన్సులు క్యూ కట్టాయి. యుక్తవయసు వచ్చే నాటికి బీజీ హీరోయిన్ గా మారిపోయింది. 1976లో హీరోయిన్ గా తొలి సినిమా చేసింది శ్రీదేవి. కె.బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన 'ముంద్రముదచ్చు' మూవీలో రజనీకాంత్ కమల్ హాసన్ సరసన నటించింది. ఈ సినిమాలో శ్రీదేవి నటనకు మంచి గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత వరుస ఆఫర్లు వచ్చాయి.



అయితే.. తమిళనాట కమల్ హాసన్ తోనే ఎక్కువ సినిమాలు చేశారు శ్రీదేవి. వీరి జోడి హిట్ పెయిర్ గా నిలిచింది. ఆ విధంగా 1975–85 ప్రాంతంలో తమిళ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది శ్రీదేవి. అయితే.. తెలుగు సినీ పరిశ్రమలోకి మాత్రం 1977 లో 'మా బంగారక్క' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత వచ్చిన 'పదహారేళ్ల వయసు' సినిమా శ్రీదేవిని టాప్ స్టార్ గా నిలబెట్టింది. 'పదునారు వయదినిలై' పేరుతో తమిళ్ లో తీసిన ఈ మూవీ భారీ హిట్ కొట్టింది. ఇదే సినిమాను తెలుగులో రీమేక్ చేశారు. ఈ సినిమాలో 'సిరిమల్లెపూవా..' అంటూ సాగిన శ్రీదేవి పాటకు యూత్ ఫిదా అయిపోయింది. ఆ విధంగా యువత కలల రాణిగా మారిపోయింది. ఆ తర్వాత టాలీవుడ్లో అగ్ర హీరోలందరితో నటించింది. ఎన్టీఆర్ ఏఎన్ఆర్ కృష్ణ చిరంజీవి వంటి స్టార్ హీరోలతో సూపర్ హిట్ సినిమాల్లో నటించింది శ్రీదేవి. ఎన్టీఆర్ తో వేటగాడు బొబ్బిలిపులి కొండవీటి సింహం సర్దార్ పాపారాయుడు ఏఎన్ ఆర్ తో ప్రేమాభిషేకం ముద్దుల కొడుకు బంగారు కానుక శ్రీరంగ నీతులు చిరంజీవితో జగదేకవీరుడు అతిలోక సుందరి ఎస్వీ పరశురాం నాగార్జునతో 'ఆఖరి పోరాటం' వెంకటేష్ తో 'క్షణక్షణం' వంటి సూపర్ హిట్ సినిమాల్లో నటించి ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది శ్రీదేవి. తన అందచందాలతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసింది. ఆ తర్వాత బాలీవుడ్ బాట పట్టిన శ్రీదేవి.. అక్కడ కూడా జెండా పాతింది. నవరసాలను కళ్లతోనే పలికించగల అరుదైన నటి శ్రీదేవి. ఆమె అభినయ కౌశలం ముందు అన్ని పాత్రలూ తలవంచాయంటే అతిశయోక్తి కాదు. భారతీయ సినీ వినీలాకాశంలో ఆమెది ఎన్నటికీ చెరిగిపోని అందం.. వెండితెరపై ఎప్పటికీ వన్నె తరగని అభినయం.. అందుకే.. ఆమె దివి నుంచి భువికి దిగివచ్చిన అతిలోక సుందరి అంటే.. అవును అంటూ అంగీకరించింది ప్రేక్షక లోకం. ఆ విధంగా భారతీయ చిత్ర పరిశ్రమతో ధ్రువతారలా వెలిగిన శ్రీదేవి.. 2018 ఫిబ్రబరి 24న దుబాయ్లో అర్ధాంతరంగా కన్నుమూశారు. ఆమె ఈ లోకంలో లేకపోయినప్పటికీ.. ఆమె జ్ఞాపకాలు మాత్రం ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచే ఉంటాయి.


**పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)**

అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)

(An Unit of JAC Regn. No. 1047 of 2016)

Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004

https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా !

జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నాం. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాకులు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, పూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించు కుంటూ చేయి చేయి కలిపి సాదిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపోందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాలలో ఏ ఒక్కటి నచ్చినా www.ambedkarrajaneethi.com వెబ్‌సైట్ ద్వారా మీ కుటుంబ సభ్యులందరు మెంబర్స్‌గా చేరండి. సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే సాధించుకొవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**కనీసం ఏడు (7) కులాల నుండి 21 మంది ప్రతినిధులతో ప్రతి కమీటీ నిర్మాణం జరుగును.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లి, మండల స్థాయి కమిటీలలో చేరాలని అసక్తి ఉన్నవారు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సంప్రదించగలరు.**

రాష్ట్ర కన్వీనర్ డా॥ ప్రత్యూష సుబ్బారావు 9030644440

కోశాధికారి గురజాల శ్రీనివాసరావు 9441503772

కో॥ కన్వీనర్స్ అడ్మినిస్ట్రేషన్

అమిరిశెట్టి రమాదేవి 9494153247 | గుంజి నరసింహా రావు 7995914086 | నమ్మి అప్పారావు 9440137451 | డా॥ తమనం విజయ కుమార్ 6301825948

కో॥ కన్వీనర్స్

వేల్పుల విజయ్‌కుమార్ 8106588099 | అనుశ్చంద్ర ప్రసాద్ 7989747376 | పి.ఆర్.నాయక్ 6301413464 | బత్తుల రమణయ్య 7013098631 | ఎస్.పి. పుల్లన్న 9398286877

యం. కమలాకర్ రావు 9393921011 | గుడిమల్లం గిరిధర్ 9701424945 | పొట్లూరి దేవి 9394668555 | సొంటి నాగరాజు 9959488555 | యం.డి. సలీమా 9705298059

Central Working Committee Members :

జె.బి. రాజు బహుజన IIS-vrs | కె.ఎల్.ఎన్. అల్‌మెన్ రాజు శూద్ర | చింతపల్లి గురుప్రసాద్

నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs

అంబేడ్కర్ టి.వి. డైరెక్టర్స్

డా॥ గూడూరు సీతామహాలక్ష్మి 8008840506 | డా॥ పి. పరమ శివన్ 9440077239 | వేల్పుల జెస్సీడేవీ | డా॥ ఎం. వెంకటేశ్వరరావు

పి. పార్వతి | అల్లాడి పున్నారావు | పి.యం. రాజు | అమిరిశెట్టి శ్రీధర్

పి. వెంకటలక్ష్మి | ఎనన్. సంధ్య

జై భీమ్ జై పూలే జై భారత్


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989